

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV

STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా





సంపుటి - 06 | సంచిక 347 | ఎడిటర్ : బరిగెల శివ | గురువారం 13, నవంబర్ 2025 | పేజీలు 8 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పజాబ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్




# ఓటర్లలో చైతన్యం ఎక్కడ ?






డబ్బులు పంచడం కోసమే ఎన్నికలా...

ప్రజల్లో మార్పు రానంత కాలం అణిచివేత తథ్యం

రాజకీయ నాయకులు పంచే డబ్బులకు ఎంతకాలం ఆశపడతారు?

ప్రజాస్వామ్య విలువలను దిగజారుస్తుంది ఓటర్లే

నాయకులు పంచుతున్న డబ్బులను తిరస్కరిస్తే ఎంతో మేలు జరుగుతుంది

రాజకీయ నాయకుల రూబాబంత పైసలిస్తే ఓట్లు వేస్తారనేగా

ఎన్నికల గెలుపోటములు పైసపై ఆధారపడే దుర్మార్గపు స్థితికి దిగజారాయి

అసాంఘిక శక్తుల ప్రోత్బలం ఎన్నికలను షాసిస్తుంది

దిగజారుడుతనం మారకపోతే ప్రజలు నష్టపోతూనే ఉంటారు

ఓటర్లకు డబ్బులు పంచాలనే సంస్కృతి పూర్తిగా నశించాలి : డాక్టర్ బరిగెల శివ

**హైదరాబాద్ (జై భీమ్ డెస్క్), నవంబర్ 12:**

తెలుగు రాష్ట్రాల్లో ఎన్నికలు జరిగే విధానాలు పూర్తిగా మారిపోయాయని డాక్టర్ బరిగెల శివ తన భావనలను వ్యక్తపరిచారు. ఎన్నికలు జరిగే విధానాలపై ప్రభుత్వ అధికార యంత్రాంగాలు అధికార పార్టీలకు ఒకరకంగా, ప్రతిపక్ష పార్టీలకు మరోరకంగా సౌకర్యాలను కల్పించి అవకాశాలను కల్పిస్తూ వ్యవహరిస్తుండడంతో ఎన్నికల ప్రభావం ప్రజలపై అనుకోని విధంగా చూపిస్తుందన్నారు. డబ్బులు పంచితే గాని గెలవలేమనే పరిస్థితికి రాజకీయాలను దిగజార్చడం వెనుక ఊహించని కుట్రలు దాగున్నాయన్నారు.
రాజకీయ ఎన్నికలు అనగానే మందు ప్రభావం, మనీ ప్రభావం ఆనవాయితీగా పెట్టుకుంటున్నారని తీవ్రంగా విమర్శించారు. గత 11 సంవత్సరాలుగా దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లో కొంతకాలం ఈవీఎం మిషన్స్ ట్యాంపరింగ్



డాక్టర్ బరిగెల శివ

జై భీమ్ సంస్థల ఫౌండర్, చైర్మన్

- మిగతా 2లో..

# మా ఇద్దరి మధ్య సయోధ్య ఉంది

మంత్రి పదవి కోసం తానెప్పుడూ అడగలేదు

పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ స్పష్టీకరణ

2





"అసఫ్ జాహీ రత్నాలు - వరంగల్ మహిమా" పుస్తక ఆవిష్కరణ

వివరాలు 2లో

# జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ భారీ విజయం ఖాయం

25 నుంచి 30వేల మెజార్టీతో గెలుస్తున్నాం

బిఆర్ఎస్ రేత కెటిఆర్ ఖేల్ ఖతం అన్న వివేక్

2



# 50 వేల లంచం తీసుకుంటూ ఏసీబీ వలలో ములుగు ఎస్సై, కానిస్టేబుల్..!




2

# కేటీఆర్ వ్యాఖ్యలపై తెలంగాణ ఐపీఎస్ అధికారుల సంఘం తీవ్ర ఖండన

**హైదరాబాద్, నవంబరు 12 (జైభీమ్ న్యూస్):**

తెలంగాణ రాష్ట్ర పోలీసులపై మాజీ మంత్రి, ఎమ్మెల్యే కేటీఆర్ చేసిన అవమానకర వ్యాఖ్యలపై తెలంగాణ ఐపీఎస్ అధికారుల సంఘం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. సంఘం విడుదల చేసిన అధికారిక ప్రకటనలో, "కేటీఆర్ చేసిన ఆరోపణలు అసత్యం, ఆధారరహితం మరియు పోలీసు వ్యవస్థ గౌరవాన్ని దెబ్బతీసే విధంగా ఉన్నాయి" అని తీవ్రంగా ఖండించింది. సంఘం కార్యదర్శి విక్రమ్ సింగ్ మాన్ ఐపీఎస్ పేర్కొంటూ, "డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (డీజీపీ) తెలంగాణ పోలీస్ దళానికి తలమానికి. ఆయన నేతృత్వంలో వేలాది మంది అధికారులు ప్రజల భద్రత కోసం రాత్రింబగళ్లు శ్రమిస్తున్నారు. అలాంటి అధికారులపై వ్యక్తిగత దూషణలు చేయడం ప్రజాస్వామ్య పద్ధతులకు విరుద్ధం" అని అన్నారు. సంఘం స్పష్టం చేసింది: నిర్మాణాత్మక విమర్శలు ప్రజాస్వామ్యంలో ఆహ్వానించదగినవే కానీ, రాజకీయ ప్రయోజనాల కోసం అధికారులు లేదా సంస్థలపై తప్పుడు ఆరోపణలు చేయడం తీవ్రమైన తప్పిదమని. పోలీసు వ్యవస్థ ఎప్పటికీ తటస్థంగా, చట్టబద్ధంగా, ప్రొఫెషనల్‌గా వ్యవహరించిందని పేర్కొంది. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు బి. శివధర్ రెడ్డి (డీజీపీ, తెలంగాణ) ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం జరిగింది. ఇందులో ఉపాధ్యక్షుడు జి. సుధీర్ బాబు (కమిషనర్ ఆఫ్ పోలీస్, రాచకొండ), జాయింట్ సెక్రటరీ తస్ఫీర్ ఇక్బాల్, ట్రెజరర్ జోయల్ డేవిస్ తదితర అధికారులు పాల్గొన్నారు. సంఘం మీడియా మరియు రాజకీయ నాయకులను "మాటల్లో, వాక్యాల్లో, విమర్శల్లో బాధ్యతాయుత ధోరణిని పాటించాలని" కోరింది. అలాగే, సేవలో ఉన్న పోలీసు అధికారులపై తప్పుడు ఆరోపణలు లేదా దూషణలు చేసిన ఎవరిపైనైనా తగిన చట్టపరమైన చర్యలు తీసుకోవడానికి వెనుకాడమని హెచ్చరించింది. "పోలీసు వ్యవస్థ గౌరవం కాపాడటం ప్రతి ప్రజాస్వామ్య పౌరుడి బాధ్యత" similarly తెలంగాణ ఐపీఎస్ అధికారుల సంఘం.






# ఓటర్లలో చైతన్యం ఎక్కడ?

మొదటి పేజీ తరువాయి

కొనసాగుతున్నదని, మరికొంతకాలం ఓట్ల చోరీ సాగుతుందని ప్రస్తుతం జరుగుతున్న ఎన్నికల్లో బహిరంగంగానే ఓటుకు ఇంత అనేసి చొప్పున డబ్బులు పంచుతూ రాజకీయ నాయకులు, రాజకీయ పార్టీలు ఎన్నికలను షాసిస్తున్నారన్నారు. మరి అద్వానమైన విషయాన్ని గమనించగా చివరకు ఎన్నికలు జరుగుతున్న రోజే సునాయాసంగా ఓట్ల రిగ్గింగుకు పాల్పడుతున్నారని అన్నారు. చివరకు దొంగ ఓట్లతో, రిగ్గింగ్ ఓట్లతో ఎన్నికలు నిర్వహించుకోవాల్సిన పరిస్థితులు తలెత్తడం అసాంఘిక శక్తుల ఆగడాలను తలపిస్తుందన్నారు. దేశంలో రాజ్యాంగం ప్రమాదంలో పడడానికి ప్రధాన కారణం ఎన్నికల్లో పాల్గొంటున్న నాయకులతో పాటు ఓటర్లను ప్రలోభపెడుతున్న డబ్బులేనని, ఇకనైనా గుర్తించాలన్నారు. కేవలం ఒకే ఒక్క పూట స్వార్థం కోసం ఐదు సంవత్సరాల పాలకున్ని, ప్రభుత్వాలను ఎన్నుకోవడంలో ప్రజలు విఫలమవుతున్నారంటే అది కేవలం పైసాశకు మాత్రమే ఆశపడి ఓట్లు వేయడమేనన్నారు. మనుషులను చూసి మోసపోవడం, రాజకీయ నాయకులను చూసి ప్రలోభాలకు గురవడం రాజకీయాల్లో ఆనవాయితీగా వస్తున్న సంస్కృతిగా మారిపోయిందన్నారు. 79 సంవత్సరాల స్వతంత్ర భారతదేశంలో ప్రజలు ఓట్ల కోసం డబ్బులు తీసుకోవడం మానడం లేదన్నారు. నాయకులు పంచుతున్న పైసలు, విసురుతున్న వస్తువులను తిరస్కరించే సాంస్కృతి వచ్చినప్పుడే ఓటర్లతో పాటు ప్రజల్లో విభిన్నమైన సంస్కృతి బలపడుతుందని గుర్తు చేశారు. రాజకీయాలు అనగానే బాంబులు బ్లాస్ట్ అవ్వడం, మనుషుల ప్రాణాలను తీయడం, తీవ్రవాదుల కుట్రలంటూ తోసేయడం, అట్టి దాడులకు కారకులంటూ బురుక వాసులపై నెట్టేయడం దేశ సంస్కృతి అద్వానంగా మారిపోయిందన్నారు. నియోజకవర్గాలుగా ప్రజలు కోరుకోవాల్సింది అభివృద్ధి గాని డబ్బులు కాదన్నారు. కులం, మతం, జాతుల వివక్షతలు అంటూ, హిందూ-ముస్లిం-క్రిస్టియన్, టెంపుల్స్ అభివృద్ధి అంటూ ప్రజలను మభ్యపెట్టడం కన్నా, ఉచిత విద్య, వైద్యం, ఉద్యోగం అనే అంశాలపై దృష్టి సారించి అభివృద్ధి చేయగలిగినప్పుడే దేశం బాగుపడుతుందని, అన్ని రాష్ట్రాల్లో అలాంటి సంస్కృతిని బలపరచాలని డిమాండ్ చేశారు. ఏ ప్రభుత్వమైనా ఏర్పడడానికి ప్రధాన కారణం ఓటర్లేనని, దాంతో పాటు ప్రజలేనని గుర్తుకు చేస్తూ, అలాంటి వాళ్లను మోసం చేయడం కోసం ఎన్నికల్లో డబ్బులు పంచామంటూ ఊరికే జనం ఓట్లు వేయలేదని నాయకులు విమర్శించడం ఓటర్ల స్వభావం ఎంతో సిగ్గుమాలినతనంగా భావించాలన్నారు. ప్రజల మనోభావాలను దెబ్బతీస్తూ డబ్బులు పంచుతున్న నాయకులను కఠినంగా శిక్షించాలని, వాటన్నిటినీ అమలు పరచడానికి న్యాయస్థానాలే చొరవ




చూపాలన్నారు. ప్రధానంగా ఎన్నికలు సజావుగా జరగకపోవడానికి కారణం రాజకీయ అధికార ప్రభావం ఒకటైతే, ఎన్నికల నిర్వహణ అధికారులు ప్రేక్షక పాత్రలు వహిస్తూ అధికార వర్గాలకు సహకరించడం మరొకటన్నారు. ఇంకా ప్రజలు మోసపోవడం, ఓటర్లు ఓడిపోవడం జరుగుతూనే ఉందని, వాటిలో మార్పు రానంత కాలం నాయకులు ఎన్నికల్లో గట్టెక్కుతూ ప్రజల్ని, ప్రజాస్వామ్యాన్ని అణగదొక్కుతూ అణచివేస్తూనే ఉంటారని గుర్తు చేశారు. రాజకీయాలు అన్నాక ఇవన్నీ జరగడం సహజమే అనుకున్నప్పటికీ, రాజకీయాల్లో నిలబడుతున్న నాయకులు డబ్బులు పంచి గెలిచాక గెలిచిన నాయకుల ఆస్తులు లెక్కలేనంతగా పెరుగుతున్నాయి, గానీ డబ్బులు తీసుకొని ఓట్లు వేసిన ప్రజలు మాత్రం అత్యంత హీనంగా, ఆర్థిక స్థితిలో వెనుకబడి పోతున్నారని గుర్తు చేశారు. ఓట్లు వేసే ముందు ఓటర్లు డబ్బులు తీసుకోకుండా నిజాయితీగా ఓటు వేయగలిగితే ఇలాంటి బాధలు ఎందుకు తలెత్తుతాయని గుర్తు చేశారు. ప్రస్తుత కాలంలో జరుగుతున్న ఎన్నికలకైతే ఓటర్లు మాకు డబ్బులు రాలేదంటూ రోడ్లెక్కి ప్రభుత్వ కార్యాలయాల ముందు ధర్నాలు చేసే స్థాయికి దిగజారిపోవడం ఎంతో దుర్మార్గమన్నారు. భారత రాజ్యాంగాన్ని రక్షిస్తామని ప్రమాణం పూర్తిగా హామీలు ఇస్తున్న ప్రభుత్వాలు ఎన్నికల్లో మాత్రం ప్రజాస్వామ్యానికి విరుద్ధమైన పనులను అవలంబిస్తూ రాజ్యాంగాన్ని అవమానపరుస్తూ గెలుపొందుతుండడం పచ్చి మోసం తో పాటు ఆత్మగౌరవాన్ని తాకట్టు పెడుతూ అమ్ముకోవడమేనన్నారు. దేశాన్ని, రాష్ట్రాలను అభివృద్ధి పరుస్తున్నామన్నామంటూ ఎన్నికల్లో డబ్బులు పంచడం ఎందుకు అంటూ రాజకీయ నాయకుల మనస్సాక్షిని సూటిగా ప్రశ్నించారు. మనస్సాక్షిని చంపుకొని గెలిచి, ఓట్లు వేసిన ప్రజల్ని మోసగించడం జన్మతో కూడిన మోసమని, దానిని రాజకీయ నాయకులు గమనించి ఓట్లు వేసిన ప్రజల రుణం తీర్చుకోవడం కోసం నిరంతర సేవలు చేయాలన్నారు. ఓటర్లు ఓట్లు వేయడం కోసం డబ్బులు తీసుకోవడం మానేస్తే తప్ప దేశం మనగడం ముందుకు సాగదని, లేదంటే మన దేశాన్ని, మన రాష్ట్రాలను, మన ప్రాంతాలను ఓట్ల కోసం పంచే డబ్బుల కోసం అమ్ముకోవడం తప్ప మిగిలేదన్నారు. ఓటర్లలో చైతన్యం రావడం కోసం ఎన్నో అవగాహన కార్యక్రమాలు జరుగుతున్నప్పటికీ, ఎన్నో ప్రజా సంఘాలు, ఎందరో మేధావులు, ఎందరో ప్రతి పత్రికా యాజమాన్యాలు సమాజాన్ని ప్రభావితం చేయడం కోసం ఓటర్లను మోసపూరితమైన ఎన్నికల నుంచి రక్షించడం కోసం తీవ్రమైన ప్రయత్నాలు కొనసాగిస్తున్నప్పటికీ, కేవలం రాజకీయ ప్రలోభాల్లో రాజకీయ ఉచ్చులో ఇరుక్కుపోతున్న ప్రజలు, ఓటర్లు ప్రజాస్వామ్యాన్ని ఆగం చేయడానికి రాజకీయ నాయకులకు పరోక్షంగా అండగా నిలుస్తున్నారని తీవ్రంగా హెచ్చరించారు. పూట కూలికి సరిపడని పైసలు పంచి దేశ, రాష్ట్రాలను నాశనం చేస్తున్న నాయకులను గుర్తించండి అంటూ ఓటర్లకు సవాలు విసరడమే కాకుండా, భారత దేశ గౌరవాన్ని కాపాడడం కోసం ఓటర్లలో చైతన్యం రావాలని సూచించారు.

# మదనపల్లిలో కిడ్నీ రాకెట్ గుట్టురట్టు

**కిడ్నీ ఇచ్చిన మహిళ మృతితో ఫిర్యాదు**
**తనిఖీ చేసి ఆస్పత్రిని సీజ్ చేసిన అధికారులు**

**అన్నమయ్య,నవంబర్12(జై భీమ్ న్యూస్):**

అన్నమయ్య జిల్లా మదనపల్లిలో కిడ్నీ రాకెట్ గుట్టురట్టయింది. మదనపల్లి పట్టణంలోని గ్లోబల్ ఆస్పత్రిలో కిడ్నీల మార్పిడి గోల్‌మాల్ అయింది. కిడ్నీ ఇచ్చిన మహిళ యమున మృతిచెందడంతో ఈ వ్యవహారం వెలుగులోకి వచ్చింది. బాధితురాలి భర్త సూరిబాబు ఈ విషయంపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో గ్లోబల్ ఆస్పత్రిపై తనిఖీలు చేశారు మదనపల్లి పోలీసులు. ఈ కేసులో నలుగురు అనుమానితులను అదుపులోకి తీసుకున్నారు. అన్నమయ్య జిల్లాకు చెందిన డీసీహెచ్ఎస్ డాక్టర్ ఆంజనేయులు కోడలు డాక్టర్ శాశ్వతి గ్లోబల్ ఆస్పత్రిని నిర్వహిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. మదనపల్లి డయాలసిస్ కేంద్రం మేనేజర్ బాలు, పుంగనూరు డయాలసిస్ కేంద్రం మేనేజర్ వెంకటేశ్ నాయక్‌లు కూడా కిడ్నీ రాకెట్ వెనుక ఉన్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ ముఠా ద్వారా కిడ్నీల మార్పిడికి డాక్టర్ శాశ్వతి ఎ÷-లాన్ చేసినట్లు ప్రచారం జరుగుతోంది. డయాలసిస్ సెంటర్‌కు వచ్చే ధనికులను డాక్టర్ శాశ్వతి గుర్తించి, డయాలసిస్ పేషెంట్లకు కొత్తగా కిడ్నీలు మార్పిడి చేస్తామని నమ్మబలికి ఈ దందాకు తెరదీశారు. అలాగే, తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా కొందరు బ్రోకర్లని నియమించి, కిడ్నీలు విక్రయించే పేదలను ఆకర్షించి వారిని మదనపల్లికి తీసుకొచ్చి.. ఎలాంటి అనుమతి లేకుండా కిడ్నీల మార్పిడి చేశారనే అభియోగాలు ఉన్నాయి. విశాఖపట్నానికి చెందిన సూరిబాబు భార్య యమున అనే పేద మహిళను కిడ్నీ రాకెట్ బ్రోకర్లు పద్మ, సత్య, వెంకటేష్ కలిశారు. ఈ క్రమంలోనే కిడ్నీ ఇస్తే రూ. 8 లక్షలు ఇస్తామని నమ్మబలికి యమునను మదనపల్లికి తీసుకొచ్చారు. ఈ నేపథ్యంలో మంగళవారం ఉదయం యమునకు ఆపరేషన్ చేసి కిడ్నీని బయటకు తీశారు. కిడ్నీ ఇచ్చిన తర్వాత ఒక్కసారిగా ఆమె అస్వస్థతకు గురయ్యారు. అదే సమయంలో యమున ఆరోగ్య పరిస్థితి పూర్తిగా విషమించి మృతి చెందింది. ఆమె మృతిని గుట్టుచప్పుడు కాకుండా గ్లోబల్ ఆస్పత్రి నిర్వాహకులు దాచి పెట్టడానికి ప్రయత్నించారు. యమున మృతదేహాన్ని తిరుపతి మీదుగా విశాఖపట్నానికి తరలించండానికి ఏర్పాట్లు చేశారు. అయితే, యమున భర్త సూరిబాబుకు అనుమానం రావడంతో ఈ విషయంపై తిరుపతి పోలీసులకు ఫోన్ ద్వారా ఫిర్యాదు చేశారు. తిరుపతి పోలీసులు ఇచ్చిన సమాచారం మేరకు మదనపల్లి టూ టౌన్ పోలీసులు, గ్లోబల్ ఆస్పత్రిపై తనిఖీ చేసి అక్కడే ఉన్న మదనపల్లి డయాలసిస్ కేంద్రం మేనేజర్ బాలు, పుంగనూరు డయాలసిస్ కేంద్రం మేనేజర్ వెంకటేశ్ నాయక్‌లను అదుపులోకి తీసుకున్నారు. వీరితోపాటు వైజాగ్‌కు చెందిన ముగ్గురు బ్రోకర్లు సత్య పద్మా వెంకటేశ్వర్లని కూడా పోలీసులు అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు. ఈ విషయంపై పోలీసుల సమగ్ర దర్యాప్తు చేస్తే మదనపల్లిలో జరుగుతున్న కిడ్నీ రాకెట్ అసలు గుట్టు బయటపడే అవకాశాలు ఉన్నాయి. ఏపీలో కిడ్నీ రాకెట్ వ్యవహారం ఇప్పుడు సంచలనంగా మారింది.

# "అసఫ్ జాహీ రత్నాలు - వరంగల్ మహిమ" పుస్తక ఆవిష్కరణ

**(జై భీమ్ న్యూస్ - హైదరాబాద్):**



సమాచార & పౌర సంబంధాల శాఖ జాయింట్ డైరెక్టర్ కన్నెకంటి వెంకట రమణ రచించిన "అసఫ్ జాహీ రత్నాలు %-% వరంగల్ మహిమ" అనే అద్భుతమైన కాఫీ టేబుల్ పుస్తకాన్ని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సి.వి. రామకృష్ణరావు ఆవిష్కరించారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సచివాలయంలోని తన ఛాంబర్‌లో జరిగిన ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో సమాచార & పౌర సంబంధాల శాఖ ప్రత్యేక కమిషనర్ సి.హెచ్. ప్రియాంక పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శి సి.వి. రామకృష్ణరావు మాట్లాడుతూ, "వరంగల్ చరిత్రలో అసఫ్ జాహీ కాలం ఒక ముఖ్యమైన అధ్యాయం. ఆ కాలంలో నిర్మితమైన అద్భుత కట్టడాలు, వారసత్వ భవనాలు, సాంస్కృతిక వైభవాన్ని ఈ పుస్తకం అద్భుతంగా ప్రతిబింబిస్తోంది. చరిత్రపై ఆసక్తి ఉన్నవారికి, పరిశోధకులకు, విద్యార్థులకు ఇది ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. ప్రభుత్వ అధికారి ఒకరు ఇంత చారిత్రక ప్రాధాన్యత కలిగిన గ్రంథాన్ని వెలువరించడం గర్వకారణం" అని అన్నారు. వరంగల్ పేరు వినగానే మనసుకు వెంటనే వచ్చే కాకతీయుల వైభవం, వేయి స్తంభాల గుడి, ఖిలా వరంగల్, భద్రకాళి ఆలయం లాంటి స్మారక చిహ్నాల వెంట, ఈ పుస్తకం నిజాం నవాబుల హయాంలో నిర్మితమైన కాజిపేట రైల్వే స్టేషన్, ధర్మసాగర్ ఫిల్టర్ బెడ్, పలు అద్భుత భవనాలు, సుబాహ్‌గా ఉన్న వరంగల్ పరిధిలో పాలన చేసిన సుబేదారుల చరిత్ర వంటి ఎన్నో అరుదైన వివరాలను అందిస్తోంది. అసఫ్ జాహీ పాలనలో ఆదిలాబాద్, కరీంనగర్, వరంగల్, ఖమ్మం ప్రాంతాలు వరంగల్ సుబాహ్ పరిధిలో ఉండేవి. ఈ ప్రాంతాల్లోని వారసత్వ భవనాలు, పాలకుల కృషి, ఆ కాలం నాటి పరిపాలనా ప్రత్యేకతలు, సాంస్కృతిక సంపదల గురించి ఈ గ్రంథంలో సమగ్రంగా వివరించారు. "అసఫ్ జాహీ రత్నాలు - వరంగల్ మహిమ" పుస్తకంలో చారిత్రక భవనాల ఫోటోలు, పురావస్తు వివరాలు, సుబేదారుల చరిత్రలను సమన్వయపరుస్తూ ఒక చరిత్రాత్మక మణిహారాన్ని అందించారు. ఈ గ్రంథం చరిత్రప్రియులకు, విద్యార్థులకు, పరిశోధకులకు ఒక విలువైన మార్గదర్శకంగా నిలుస్తుంది. చారిత్రక విశేషాలను అందంగా సమకూర్చిన కన్నెకంటి వెంకట రమణను రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సి.వి. రామకృష్ణరావు అభినందించారు.

# 50 వేల లంచం తీసుకుంటూ ఏసీబీ వలలో ములుగు ఎస్సై, కానిస్టేబుల్..!

**ములుగు (జై భీమ్ న్యూస్):**

ప్రభుత్వ డబుల్‌బెడ్‌రూమ్ ఇళ్లలో అక్రమ కబ్జా కేసులో న్యాయం చేయాలంటే లంచం ఇవ్వాలని డిమాండ్ చేసిన ములుగు పోలీస్ స్టేషన్ ఎస్సై విజయ్‌కుమార్, కానిస్టేబుల్ రాజు ఏసీబీ వలలో చిక్కారు. వివరాల్లోకి వెళ్తే ములుగు పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న ఎస్సై విజయ్‌కుమార్, కానిస్టేబుల్ రాజు ఒక బాధితుడికి న్యాయం చేయాలంటే రూ.1 లక్ష లంచం ఇవ్వాలని డిమాండ్ చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. బాధితుడు ఆ మొత్తాన్ని ఇవ్వలేక రూ.50,000కు ఒప్పుకున్నాడు. బాధితుడు వెంటనే ఏసీబీ అధికారులకు సమాచారం ఇవ్వగా, ఏసీబీ అధికారులు ఏర్పాటు చేసిన ఉచ్చులో మంగళవారం సాయంత్రం కానిస్టేబుల్ రాజు బాధితుడి నుంచి రూ.50,000 లంచం స్వీకరిస్తున్న సమయంలో రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడ్డాడు. తదుపరి విచారణ అనంతరం ఎస్సై విజయ్‌కుమార్, కానిస్టేబుల్ రాజును రిమాండ్‌కు తరలించినట్లు ఏసీబీ డీఎస్పీ సుదర్శన్ తెలిపారు.

# జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ భారీ విజయం ఖాయం

**25 నుంచి 30వేల మెజార్టీతో గెలుస్తున్నాం**
**బిఆర్ఎస్ రేత కెటిఆర్ ఖేల్ ఖతం అన్న వివేక్**



**మంచిర్యాల,నవంబర్12(జై భీమ్ న్యూస్):**

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ 25 నుంచి 30 వేల ఓట్ల మెజార్టీతో గెలవబోతున్నారని.. ఈ ఎన్నికలో హస్తం పార్టీ విజయంతో కేటీఆర్ పని ఖతం కానుందని కార్మిక, గనుల శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలకు ప్రజలు అండగా నిలిచారని తెలిపారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలతో పాటు జీహెచ్ఎంసీ ఎలక్షన్స్‌లోనూ కాంగ్రెస్సే విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తంచేశారు. మంచిర్యాల జిల్లా భీమరం మండలం గొల్లవాగు ప్రాజెక్ట్ లో చేప పిల్లలను వదిలారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ 'రెండు నెలలుగా జూబ్లీహిల్స్ లో సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలతో ఇన్‌చార్జులుగా నేను, సహచర మంత్రులు పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వర రావుతో పాటు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నేతలు, డివిజన్లు, బూత్ లీడర్లు, కార్పొరేషన్ చైర్మన్లు చాలా శ్రమించాం. రెండు నెలల్లోనే కాంగ్రెస్ పార్టీని ఉన్నతమైన స్థాయికి తీసుకొచ్చాం. జూబ్లీహిల్స్ లోనూ మత్యకారులు కాంగ్రెక్ పార్టీకి మద్దతు ఇచ్చారు. నూరు శాతం రాయితీపై రిజర్వాయర్లు, చెరువులు, వాగులు, గుంటల్లో ఉచితంగా చేప పిల్లలు వేస్తున్నం. చెన్నూరులో మోడల్ ఫిష్ సెంటర్ ఏర్పాటు చేస్త. గొల్లవాగు ప్రాజెక్టును మా నాన్న కేంద్ర మాజీ మంత్రి కాకా వెంకటస్వామి హయాంలో కట్టారు' అని వివేక్ గుర్తుచేశారు. 75? మార్కులు వచ్చిన విద్యార్థులకు తమ అంబేద్కర్ కాలేజీలో ఉచితంగా సీటు ఇస్తామని, ఇందుకు గానూ రూ.80 లక్షల వరకు ఖర్చు చేసినట్లు మంత్రి వివేక్? తెలిపారు. విశాఖ ట్రస్ట్ నుంచి కూడా సహాయ సహకారాలు అందిస్తామన్నారు. మంచిర్యాల జిల్లా జైపూర్ మండల కేంద్రంలో రూ.2.5 కోట్లతో నిర్మించిన కస్తూర్బా గాంధీ బాలిక జూనియర్ కాలేజీ నూతన భవనాన్ని కలెక్టర్ కుమార్ దీపక్?తో కలిసి ప్రారంభించారు. ఈసందర్భంగా వివేక్ విద్యార్థులు మంచిగా చదువుకొని తల్లిదండ్రుల ఆశయాలను కొనసాగించాలి సూచించారు. రాష్ట్రంలో ప్రస్తుతం టీచర్ల కొరత లేదని స్పష్టం చేశారు. కాంగ్రెస్? పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు తెలిపారు. తమ ప్రభుత్వం వచ్చాక 51 వేల ఉద్యోగాలను భర్తీ చేశామన్నారు. తాను చెన్నూరు నియోజకవర్గ అభివృద్ధిలో మొదటగా విద్యకే ప్రాధాన్యత ఇస్తానని చెప్పారు. ఎక్కడ సమస్యలున్నా తన దృష్టికి తీసుకొస్తే నిధులు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు.

## చిల్డ్రన్స్ డే సందర్భంగా అన్ని పాఠశాలల్లో పేరెంట్-టీచర్ మీటింగ్ నిర్వహించాలి : జిల్లా విద్యాధికారి

**వరంగల్, నవంబర్ 12 (జై భీమ్ న్యూస్)**

పాఠశాల విద్యా సంచాలకులు, తెలంగాణ, హైదరాబాద్ ఆదేశాల మేరకు వరంగల్ జిల్లాలోని అన్ని ప్రభుత్వ, స్థానిక సంస్థ, ఆర్థిక సహాయం పొందిన, ప్రైవేట్ గుర్తింపు పొందిన పాఠశాలల ప్రధానోపాధ్యాయులు/ ప్రిన్సిపాళ్లు నవంబర్ 14, 2025న జరుపుకోబోయే చిల్డ్రన్స్ డే సందర్భంగా పేరెంట్-టీచర్ మీటింగ్ నిర్వహించవలసిందిగా జిల్లా విద్యాధికారి సూచించారు. ఈ సమావేశం ద్వారా తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయుల మధ్య సమన్వయాన్ని పెంపొందించడం, విద్యార్థుల విద్యా ప్రగతి, హాజరు, ప్రవర్తన మరియు సమగ్రాభివృద్ధిపై చర్చించడం, తల్లిదండ్రుల సహకారం పొందడమే లక్ష్యమని తెలిపారు. అన్ని మండల విద్యా అధికారులు (ఎంఈఓ) ఈ మీటింగ్‌ల నిర్వహణను పర్యవేక్షించి, తల్లిదండ్రులు%-%ఉపాధ్యాయుల చురుకైన పాల్గొనికను నిర్ధారించవలసిందిగా సూచించారు. అదేవిధంగా పాఠశాలలు ఈ సందర్భంగా విద్యార్థుల ప్రతిభను, సాంస్కృతిక కార్యక్రమాలను, ప్రాజెక్టులను ప్రదర్శించి కార్యక్రమాన్ని అర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. మీటింగ్ అనంతరం పాఠశాలలు కార్యక్రమ నివేదిక (రిపోర్ట్), ఫోటోలను సంబంధిత మండల విద్యా అధికారికి పంపించి, వారు సమీకరించి జిల్లా విద్యా కార్యాలయానికి అందజేయవలసి ఉంటుందని జిల్లా విద్యాధికారి తెలిపారు. జిల్లాలోని అన్ని విద్యా అధికారుల సహకారంతో ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని జిల్లా విద్యాధికారి సూచించారు.

# మా ఇద్దరి మధ్య సయోధ్య ఉంది

**మంత్రి పదవి కోసం తానెప్పడూ అడగలేదు**
**పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ స్పష్టీకరణ**

**హైదరాబాద్,నవంబర్12(జై భీమ్ న్యూస్) :**

సీఎం రేవంత్ రెడ్డి, తనకు మధ్య ఎలాంటి గ్యాప్ లేదని టీపీసీసీ చీఫ్ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ స్పష్టతనిచ్చారు. తెలంగాణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా తాను చాలా సంతోషంగా ఉన్నానని, మంత్రి పదవి కావాలని తాను ఎక్కడ అడగడం లేదని కూడా ఆయన వివరణ ఇచ్చారు. ' పార్టీ లో నేను ఆర్గనైజషన్ నుంచి వచ్చాను. పార్టీ అప్పగించే బాధ్యతను నిర్వర్తిస్తాను. నేను మంత్రి వర్గంలోకి వెళ్లాలని ఆరాటపడటం లేదు. నాకు సీఎంతో పాటు మంత్రివర్గం మొత్తం పూర్తిగా సహకారం అందిస్తున్నారు. నాకు, సీఎంకు ఎలాంటి గ్యాప్ లేదు'. అని మహేష్ గౌడ్ చెప్పారు. తెలంగాణలో కూడా ఓటు చోరీ జరిగిందన్న మహేష్ గౌడ్.. పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ ఓటు చోరీ చేసి ఎక్కువ సీట్లు గెలిచిందన్నారు. నిజామాబాద్‌లో ఓటు చోరీ చేసినట్లు ఆధారాలు ఉన్నాయని చెప్పుకొచ్చారు. ఓల్డ్ సిటీలో ఆధారాలను ఫిరోజ్ ఖాన్ బయట పెట్టాడని, ఖైరతాబాద్‌లో ఉప ఎన్నిక వస్తుందనుకోవడం లేదని కూడా టీపీసీసీ చీఫ్ చెప్పారు. ఫిరాయింపుల వ్యవహారం స్పీకర్ పరిధిలో ఉంది. దానం నాగేందర్ మా పార్టీ విధానాలు నచ్చి మాతో ప్రయాణిస్తున్నారు. జూబ్లీహిల్స్ ఎన్నికల్లో కెసిఆర్ ఎందుకు ప్రచారం చేయలేదో ఆ పార్టీ నేతలే చెప్పాలి. ఇంపా÷-ట్గ÷ంట్ వ్యక్తులకు కెసిఆర్ ఫోన్ లు చేసినట్లు మాకు సమాచారం ఉంది. ఢిల్లీలో బాంబ్ బ్లాస్ట్ జరగడం దురదృష్టకరం. ఢిల్లీలో బాంబ్ బ్లాస్టింగ్, కేంద్ర ప్రభుత్వ నిఘా వైఫల్యమని ఆయన అన్నారు.

# ఉగ్రమూకల ఏరివేత తక్షణ కర్తవ్యం !

ఉగ్రవాదులను అణచివేయడంలో కఠినంగా వ్యవహరించాల్సిందే. అలాంటి వారిని ఏరిపారేయాల్సిందే. ఇంతకాలం పాక్ నుంచి ఉగ్రవాదులు వచ్చి దాడులు చేస్తూ ఉండేవారు. సరిహద్దుగుండా వచ్చి దాడులకు తెగించేవారు. తాజాగా ఢిల్లీ ఎర్రకోట ఘటనతో ఇక్కడి వారినే ఎంపిక చేసుకుని శిక్షణ ఇస్తున్నట్లుగా తేలిపోయింది. ఇలాంటి ఉగ్రవాద సంస్థలను గుర్తించి వాటిని లేపేయాలి. అలాగే ఇక్కడ ఉగ్రవాదులుగా తయారవుతున్న వారిపై ప్రత్యేక దృష్టి పెట్టి వారిని ఖండఖండాలుగా నరికి కాకులకు గద్దలకు వేయాలి. అమయాకుల ప్రాణాలు తీస్తున్న వారు ఎవరైనా నడిరోడ్డుపై ఉరితీయాల్సిందే. ఎందుకంటే ఎర్రకోట పేలుడు ఘటనతో పాటు, ఫరీదాబాద్ వ్యవహారంలో మనదేశానికి చెందిన వారే ఉండడం, అందులో ఓ లేడీ డాక్టర్ కూడా ఉండడం ఆందోళన కలిగించే విషయం. పాక్‌లోని ఉగ్రమూకలకు నాయకత్వం వహిస్తున్న వారు ఇక్కడి వారిని ఇస్లామిక్ టెర్రరిజంలోకి లాగి విధ్వంస రచన చేస్తున్నారు. ఇలాంటి వారిని గుర్తించి అంతమొందించాల్సిందే. ఇక్కడ చట్టం ముందు నిలబెడతామంటే కదురదు. ఇలాంటి వారికి ప్రత్యేక కోర్టులు ఏర్పాటు చేసి వెనువెంటనే ఉరితీతలు అమలు చేయాలి. అప్పుడే ఉగ్రమూకల్లో చేరాలనుకునే వారికి భయం కలుగుతుంది. పహల్గామ్ హత్యాకాండ తరవాత పాక్‌పై దాడి చేసి ఉగ్రస్థావరాలను ధ్వంసం చేసినా వారిలో మార్పు కానరావడం లేదు. సరికదా మరింతగా రెచ్చిపోతున్నారనడానికి తాజా ఎర్రకోట పేలుడు ఘటనను చూడాలి. ఢిల్లీలో చోటుచేసుకున్న ఈ దురాగతం వెనుక కశ్మీర్ నుంచి వచ్చిన ఉగ్రవాదుల హస్తం ఉన్నదని తేలింది. ఈ ఉగ్రవాద సంఘటన సాయంత్రం జరిగితే ఆ సమయానికి కొద్ది గంటలముందే ఢిల్లీ సరిహద్దుల్లోని ఫరీదాబాద్‌లో రెండు ఇళ్లపై భద్రతాబలగాలు దాడి చేసి అక్కడ 2900 కిలోల పేలుడు సామగ్రి, రైఫిళ్లు, పిస్టళ్లు స్వాధీనం చేసుకున్నాయి. ఈ రెండు సంఘటనల వెనుక పాకిస్థాన్‌లో ఉన్న అంతర్జాతీయ ఉగ్రవాద సంస్థలు జైషే మహమ్మద్, అన్సర్ ఘజ్వవత్ ఉల్ హింద్ ప్రమేయం ఉన్నదని తేలింది. అయితే ఇందులో కశ్మీర్‌కు చెందిన విద్యాధికులైన వైద్యులు ఉగ్రవాదులుగా ప్రత్యక్షమయ్యారని హోంశాఖ వర్గాలు వెల్లడిస్తున్నాయి. ఇది ఆందోళన కలిగించే విషయం. ఈ క్రమంలో ఆపరేషన్ కగార్ లాంటిదే కశ్మీర్‌లో చేపట్టాలి. నిరంతరం అక్కడ ఇల్లిల్లూ గాలించాలి. నిఘా పెంచాలి. 1999లో భారత విమానం హైజాక్‌కు గురైన తర్వాత భారత్ విడుదల చేసిన ఉగ్రవాది మసూద్ అజర్ స్థాపించిన సంస్థే జైషే మహమ్మద్ ద్వారా మసూద్ అజర్ పాకిస్థాన్ నుంచి భారత్ వ్యతిరేక ఉగ్రవాద కార్యకలాపాలు నిర్వహిస్తూనే ఉన్నాడు. 2001లో పార్లమెంటు పైన, 2019లో పుల్వామాలో సైనికులు ప్రయాణిస్తున్న బస్సుపైన దాడుల వెనుక మసూద్ హస్తం ఉన్నది. అతడి ఉగ్రవాద చర్యల పాక్ ప్రభుత్వం అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తోంది. ఇప్పుడు ఆయన సోదరి సదియా సైతం మహిళా విభాగాన్ని నెలకొల్పి ఉగ్రవాద మహిళలను మన దేశంలో ప్రవేశపెట్టిందని వార్తలు వస్తున్నాయి. ఇందుకు తాజా ఉదాహరణ మనవద్ద ఓ మహిళా డాక్టర్ పట్టుబడడమే. అంతేగాకుండా ఉగ్రవా చర్యలకు ఆమె విరాళాలు సేకరించడం కూడా ఆందోళన కలిగిస్తోంది. పహల్గామ్ సంఘటన తర్వాత కూడా జమ్మూ కశ్మీర్‌లో పాక్ ప్రేరేపిత ఉగ్రవాద కార్యకలాపాలు కొనసాగుతున్నాయనడానికి తాజా ఘటనే నిదర్శనం. కాశ్మీర్ నుంచి ఉగ్రవాదులు పేలుడు సామగ్రిని భారీ ఎత్తున సరఫరా చేయగలుగుతున్నారని ఎర్రకోట, ఫరీదాబాద్ సంఘటనలు నిరూపిస్తున్నాయి. ఢిల్లీ, ముంబై, గుజరాత్‌తో పాటు దేశంలోని అనేక ప్రాంతాల్లో రెడ్ అలర్ట్ జారీ చేశారు. అప్రమత్తంగా ఉండాలని అన్ని రాష్ట్ర ప్రభుత్వాలకు సందేశం పంపారు. దేశ వ్యాప్తంగా అనేక రైల్వే స్టేషన్లలో తనిఖీలు కూడా ప్రారంభమయ్యాయి. మన భద్రతా దళాలు గతంలో కంటే ఎక్కువగా గూఢచార సమాచారం సేకరించి అనేక మంది ఉగ్రవాదులను హతమార్చి, ఎన్నో దాడులు చేస్తూనే ఉన్నాయి.అయినా ఉగ్రమూకులు చెలరేగిపోతూనే ఉన్నాయి. ఈ ఘటన తరవాత ఎవర్నీ వదిలి పెట్టబోమని భూటాన్ పర్యటనలో ఉన్న ప్రధానమంత్రి మోడీ ప్రకటించారు. హోంమంత్రి అమిత్ షా, రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ కూడా అత్యసవర సమీక్షలు చేసి గట్టిగానే హెచ్చరికలు చేశారు. మంగళవారం ఉదయం నుంచి అమిత్ షా, ఎన్ఐఏ అధికారులు, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్ సమావేశాలు నిర్వహించారు. ఉగ్రవాద దాడుల్లో సైనికులు, ప్రజలు మరణించినప్పుడల్లా ఇలాంటి భద్రతా సమావేశాలు జరుగుతూనే ఉంటాయి. ఉగ్రవాదుల్ని వదిలిపెట్టబోమని మన నేతలు హెచ్చరికలు జారీ చేస్తూనే ఉంటారు. అయితే భారత్‌లో పాక్ ఉగ్రవాదానికి అడ్డుకట్ట వేయడంలో ఎలాంటి మీనమేషాలు లెక్కించరాదని ప్రజలు కోరుకుంటున్నారు. పాక్‌పై గతంలో ఆపరేషన్ సిందూర్ అర్థంతరంగా నిలిపి వేయడంపైనా ప్రజల్లో తీవ్ర నిరసన వ్యక్తం అయ్యింది. పహల్గామ్ సంఘటన తర్వాత భారత పాకిస్తాన్‌ల మధ్య నాలుగు రోజుల పాటు యుద్ధం లాంటి దాడి జరిగింది. యుద్ధం తీవ్రమవుతున్న దశలో అనూహ్యం గా కాల్పుల విరమణ జరిగింది. కాల్పుల విరమణ తర్వాత ప్రధాని మోదీ దేశ ప్రజలనుద్దేశించి అత్యంత కీలకమైన ప్రకటన ఒకటి చేశారు. 'భారతదేశం తన సైనిక చర్యను కేవలం తాత్కాలికంగా నిలిపివేసింది. భవిష్యత్‌లో పాకిస్తాన్ ఎటువంటి దాడి చేసినా భారత్ తిరిగి తీవ్రమైన ప్రతీకారం తీర్చుకుంటుంది. ఎవరి ప్రమేయం లేకుండా భారత్ స్వంత నిర్ణయం తీసుకుని పాక్‌కు బుద్ధి చెబుతుందని హెచ్చరించారు. అణు హెచ్చరికలతో బెదరించలేరని కూడా అన్నారు. తాజాగా రాజధాని ఢిల్లీలోనే పాక్ ప్రేరిత ఉగ్రవాదులు దాడులు చేశారు. కాబట్టి ఎలాంటి చర్యలు ఉంటాయన్న విషయంలో ప్రజల్లో చర్చ సాగుతోంది. అందువల్ల ఉగ్రవాదులకు బుద్ది చెప్పే విషయంలో కఠిన వైఖరితోనే ఉండాలి. భారత్ గడ్డపై ఉగ్రవాద చర్యలకు పాల్పడితే అంతే సంగతులు అన్న హెచ్చరిక ఉండాలి. భారత్‌తో పెట్టుకోలేమని గట్టిగా బుద్ధి చెబితే తప్ప ఈ రాక్షసకాండ ఆగదు. పాక్ విసయంలో మనం నిరంతరం అప్రమత్తంగా ఉండాల్సిందే. ఇస్లామిక్ తీవ్రవాదంపై ప్రత్యేక దృష్టి సారించాల్సిందే.

## బీసీ విద్యార్థి జేఏసీ ధర్మపోరాట దీక్షకు తెలంగాణ జాగృతి మద్దతు



**హన్మకొండ, నవంబర్ 12 (జై భీమ్ న్యూస్)**

కాకతీయ యూనివర్సిటీలో బీసీ విద్యార్థి జేఏసీ నిర్వహిస్తున్న ధర్మపోరాట దీక్షకు తెలంగాణ జాగృతి మద్దతు ప్రకటించింది. ఈ సందర్భంగా తెలంగాణ జాగృతి హనుమకొండ జిల్లా అధ్యక్షులు డాక్టర్ పర్లపల్లి శ్రీశైలం మాట్లాడుతూ ం బీసీలకు విద్య, ఉద్యోగాలు, రాజకీయాల్లో మరియు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కామారెడ్డి డిక్లరేషన్ పేరుతో బీసీలను నమ్మించి ఓట్లు తీసుకున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి సిగ్గుండాలని ఆయన ఘాటుగా ప్రశ్నించారు. అదేవిధంగా తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షులు కల్వకుంట్ల కవిత గత రెండున్నర సంవత్సరాలుగా బీసీల హక్కుల కోసం నిరంతర పోరాటం చేస్తున్నారని గుర్తు చేశారు. పూలే యునైటెడ్ ఫ్రంట్.


## వరంగల్ జిల్లాలో నవంబర్ 23న ఎన్ఎంఎంఎస్ఎస్ పరీక్ష

**వరంగల్, నవంబర్ 12 (జై భీమ్ న్యూస్)**

వరంగల్ జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 8వ తరగతి విద్యార్థులకు నేషనల్ మీన్స్ మెరిట్ స్కాలర్‌షిప్ (ఎన్ఎంఎంఎస్ఎస్) పరీక్ష ఈ నెల 23న నిర్వహించనున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారులు తెలిపారు. ఈ పరీక్ష ఉదయం 9:30 గంటల నుంచి మధ్యాహ్నం 12:30 గంటల వరకు ఎలిజిబుల్ విద్యార్థుల కోసం జరగనుంది. ఈ పరీక్షను జిల్లాలోని మూడు ప్రధాన కేంద్రాల్లో ం శంభునిపేట, నరేందర్‌నగర్, రంగశాయిపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో ం నిర్వహించనున్నారు. మొత్తం 794 మంది విద్యార్థులు ఈ పరీక్షకు హాజరుకానున్నారని జిల్లా విద్యాశాఖాధికారి తెలిపారు. పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు పరీక్ష సమయానికి 30 నిమిషాల ముందుగానే కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు. అలాగే పరీక్ష కేంద్రాలకు మొబైల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ పరికరాలు లేదా ఇతర పరికరాలను తీసుకురావద్దని హెచ్చరించారు. విద్యార్థులు తమ అడ్మిట్ కార్డులు, అవసరమైన పత్రాలను తీసుకురావాలని తెలిపారు. ఈ పరీక్షను నిష్పాక్షికంగా, సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని జిల్లా విద్యాశాఖాధికారి స్పష్టం చేశారు.

## అశ్రమ పాఠశాలల్లో అక్రమ డిప్యూటేషన్లు రద్దు చేయాలని విజ్ఞప్తి

**గిరిజన సంక్షేమ శాఖ మంత్రికి ఎల్‌హెచ్‌పీఎస్ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అజ్మీర్ వెంకట్ నాయక్ వినతి పత్రం సమర్పణ**



**జనగాం, నవంబర్ 12 (జై భీమ్ న్యూస్)**

జనగాం జిల్లాలో గిరిజన సంక్షేమ పాఠశాలల్లో జరుగుతున్న అక్రమ డిప్యూటేషన్లను తక్షణమే రద్దు చేయాలని గిరిజన సంక్షేమ శాఖ మంత్రివర్యులు శ్రీ అడ్లూరి లక్ష్మణ్ బాబుకు ఎల్‌హెచ్‌పీఎస్ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అజ్మీర్ వెంకట్ నాయక్ వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ం ప్రస్తుతం జనగాం జిల్లాలో నర్మెట, జనగాం మరియు స్టేషన్ ఘన్‌పూర్‌లో నడుస్తున్న నాలుగు గిరిజన సంక్షేమ పాఠశాలల్లో పేద గిరిజన కుటుంబాల విద్యార్థులు చదువుతున్నారని తెలిపారు. వీరి తల్లిదండ్రులు అత్యంత ఆర్థిక ఇబ్బందుల్లో ఉండి హైదరాబాదు, కరీంనగర్, హనుమకొండ వంటి పట్టణాల్లో కూలీ పనులు చేసుకుంటూ జీవిస్తున్నారని చెప్పారు. అయితే ప్రస్తుత జనగాం జిల్లా డీటీడీఓ అక్రమంగా పాఠశాల ఉపాధ్యాయులు, హెచ్‌ఎంలను డిప్యూటేషన్ పేరుతో తమ ఇళ్లకు సమీపంలోని పాఠశాలలకు పంపడంతో విద్యార్థులు బోధనలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నర్మెట, స్టేషన్ ఘన్‌పూర్ పాఠశాలల హెచ్‌ఎంలను హనుమకొండకు, ఐదుగురు స్కూల్ అసిస్టెంట్లను, సీఆర్‌టీ ఉపాధ్యాయులను ములుగు, మహబూబాబాద్ జిల్లాలకు డిప్యూటేషన్ పేరుతో తరలించారని వివరించారు. ఇక ఈ పాఠశాలల్లో పీడీలు లేకపోవడంతో ఆటలు కూడా నిలిచిపోయాయని, ఒకే విద్యా సంవత్సరంలో ఒక ఉపాధ్యాయుడికి రెండు కంటే ఎక్కువ డిప్యూటేషన్లు ఇవ్వడం అన్యాయమని పేర్కొన్నారు. వార్తాపత్రికల్లో కథనాలు వచ్చినా అధికార యంత్రాంగం ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం బాధాకరమని తెలిపారు. ఈ నేపథ్యంలో జనగాం, హనుమకొండ జిల్లాల డీటీడీఓలు జారీ చేసిన అన్ని డిప్యూటేషన్లను రద్దు చేసి, విషయంపై సమగ్ర విచారణ జరిపి గిరిజన విద్యార్థుల భవిష్యత్తును కాపాడాలని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ బాబును అజ్మీర్ వెంకట్ నాయక్ విజ్ఞప్తి చేశారు.

## యువతి యువకుల్లో వివేకానందుని స్ఫూర్తిని నింపాలి

**జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**



**వరంగల్, నవంబర్ 12 (జై భీమ్ న్యూస్)**

వరంగల్ పోతన ఆడిటోరియంలో జిల్లా యువజన మరియు క్రీడల శాఖ ఆధ్వర్యంలో బుధవారం స్వామి వివేకానంద జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, అదనపు కలెక్టర్ జి. సంధ్యారాణి పాల్గొని వివేకానందుని చిత్రపటానికి పూలమాలలు సమర్పించి, జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ ం యువత దేనికీ భయపడకూడదని, ప్రతి సమస్యను ధైర్యంగా ఎదుర్కోవాలని సూచించారు. తల్లిదండ్రులను గౌరవించి ప్రేమ చూపాలని, విద్యార్థి దశలో క్రీడలు మరియు పోటీలు మనలోని ప్రతిభను వెలికితీస్తాయని పేర్కొన్నారు. క్రీడల్లో పాల్గొనే పిల్లల్లో ఆత్మవిశ్వాసం, పట్టుదల పెరుగుతుందని ఆమె అన్నారు. చదువుతో పాటు ఆటలు కూడా సమాన ప్రాధాన్యత కలిగి ఉన్నాయని, అవి మనసుకు ఉల్లాసాన్ని, ఉత్సాహాన్ని ఇస్తాయని కలెక్టర్ తెలిపారు. ఇక్కడ విజయం సాధించిన యువతి యువకులు రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించి వరంగల్ జిల్లా కీర్తిని పెంచాలని పిలుపునిచ్చారు. క్రీడల్లో గెలుపొందిన విద్యార్థులకు కలెక్టర్ డాక్టర్ సత్య శారద చేతుల మీదుగా బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ జి. సంధ్యారాణి, జిల్లా యువజన, క్రీడల అధికారి అనిల్ కుమార్, ప్రిన్సిపాల్ భుజంగారెడ్డి, సైన్స్ కోఆర్డినేటర్ శ్రీనివాస్, జాతీయ యువజన అవార్డు గ్రహీత శ్రీకాంత్, జానపద కళాకారుడు ఆకులపల్లి కరుణాకర్, రాజేందర్, మౌనిక తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి నాగేష్, రాజేందర్ రెడ్డి, చిరంజీవి న్యాయనిర్ణేతలుగా వ్యవహరించారు.

## కే.యూ.లో రేపు ఎం.ఎస్. ఆచార్య 7వ స్మారక ఉపన్యాస కార్యక్రమం

**జై భీమ్ న్యూస్ (కే.యూ. క్యాంపస్)**

నవంబర్ 14 (శుక్రవారం) ఉదయం 11:00 గంటలకు విశ్వవిద్యాలయ సెనెట్ హాల్‌లో "ఎం.ఎస్. ఆచార్య 7వ స్మారక ఉపన్యాస కార్యక్రమం" నిర్వహిస్తునట్లు రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యూ ఢిల్లీ ఆంధ్ర జ్యోతి అసోసియేట్ ఎడిటర్ ఎ. కృష్ణారావు "షిఫ్టింగ్ స్టాండర్డ్స్ ఇన్ జర్నలిజం అండ్ లిటరేచర్" అనే అంశంపై స్మారక ఉపన్యాసం ఇస్తారని తెలిపారు. ఈ కార్యక్రమానికి వైస్ ఛాన్సలర్ ఆచార్య కే. ప్రతాప్ రెడ్డి అధ్యక్షత వహిస్తారని పేర్కొన్నారు. బోధన, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు హాజరు కావాలని ఒక ప్రకటనలో తెలిపారు.

## నమో అంటే..నాయుడు, మోదీల కలయిక

**వికసిత భారత్ విజన్ మేరకు నడుస్తున్నాం**
**అందుకే పెట్టుబుడులు వస్తున్నాయి.. ఢిల్లీలో మీడియతో మంత్రి లోకేశ్**

**న్యూఢిల్లీ,నవంబర్12(జై భీమ్ న్యూస్):**

నమో అంటే నరేంద్రమోదీ మాత్రమే కాదు.. నాయుడు, మోదీ కలయిక అని ఏపీ మంత్రి నారా లోకేశ్ అన్నారు. బుధవారం దిల్లీలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. పరిశ్రమలు ఏపీని ఎంచుకోవడానికి మూడు కీలక కారణాలు ఉన్నాయని లోకేశ్ తెలిపారు. సీఎం చంద్రబాబు, వేగవంతమైన పక్రియ, ఎకో సిస్టమ్ అని వివరించారు. మంచి సంబంధాలు నెలకొల్పుతున్నందునే రాష్ట్రానికి పరిశ్రమలు వస్తున్నాయన్నారు. పెట్టుబడులకు వేగవంతమైన సౌకర్యాల కల్పన కీలకమన్నారు. టీసీఎస్, కాగ్నిజెంట్ వంటి కంపెనీలు ఏపీని ఎంచుకున్నాయి. ఐటీ, తయారీ, సేవలు, పర్యాటక రంగాలు చాలా కీలకం. లక్ష్యాలు నిర్దేశిరచుకుని ముందుకెళ్లాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. పలు రాష్టాల్లో్ర డబుల్ ఇంజిన్ సర్కారు నడుస్తోంది. వికసిత్ భారత్ విజన్ మేరకు ముందుకు సాగుతున్నాం. 2047 నాటికి 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ లక్ష్యంగా సాగుతున్నాం. స్పష్టమైన లక్ష్యాలు నిర్దేశిరచుకుని ప్రగతి దిశగా పయనిస్తున్నాం. విశాఖలో ఈనెల 14, 15 తేదీల్లో సీఐఐ సదస్సు జరుగుతోంది. సదస్సు నిర్వహణకు ఏపీకి అవకాశమిచ్చిన సీఐఐకి ధన్యవాదాలు. ప్రభుత్వం, విధాన రూపకర్తలు, పెట్టుబడిదారులకు ఇదో అవకాశం. క్వాంటమ్, ఏఐ, మెటీరియల్ సైన్స్ తదితర రంగాల్లో మంచి అవకాశాలున్నాయి. సీఐఐ సదస్సులో 410 ఎంవోయూలు జరుగుతాయని భావిస్తున్నాం. 120 బిలియన్ డాలర్ల పెట్టుబడులు వస్తాయని ఆశిస్తున్నాం. పెట్టుబడుల ద్వారా 7.5లక్షల మందికి ఉపాధి అవకాశాలు వస్తాయని లోకేశ్ తెలిపారు.

## భర్త పోయిన రోజే ఇల్లు దగ్ధం

**పుట్టెడు దుఖఃంలో వీధిన పడ్డ గిరిజన మహిళ**

**అల్లూరి,నవంబర్12(జై భీమ్ న్యూస్):**

కట్టుబట్టలతో గిరిజన మహిళ వీధినపడింది. రాజవొమ్మంగి మండలంలోని చెరుకుంపాలెం పంచాయతీ, మిరియాలవీధి గ్రామానికి చెందిన కుంజం సత్యవతి అనే గిరిజన మహిళ సత్యవతి భర్త పెద్దకాపు (58) అనారోగ్యంతో మంగళవారం మరణించారు. భర్త దహన సంస్కారాలను నిర్వహించి తీవ్ర విషాదంలో ఉన్న సమయంలోనే ఆ మరణ బాధ నుండి కోలుకోక ముందే అదే రోజు తెల్లవారుజామున అగ్ని ప్రమాదంలో తాటాకు ఇల్లు దగ్ధమైంది. ఇంట్లో వస్తువులు, డబ్బులు, బంగారం సర్వస్వం కాలిపోయి బూడిదవ్వడంతో గిరిజన మహిళ కట్టుబట్టలతో వీధిన పడింది. సత్యవతి ఇద్దరు పిల్లలు వివాహాలు చేసుకొని వేర్వేరు ప్రాంతాల్లో ఉంటున్నారు. 11 తేదీ మంగళవారం భర్త పెదకాపు మరణించగా తెల్లవారుజామున సుమారు 2 గంటల సమయంలో తాటాకు ఇల్లు అగ్నికి ఆహుతి అవడంతో ఆ కుటుంబానికి తీవ్ర బాధ ఏర్పడిందని గ్రామ సర్పంచ్ దాసరి నాగేశ్వరరావు వివరించారు. ఒకే రోజు రెండు దుర్ఘటనలతో జీర్ణించుకోలేకపోతున్నానని గిరిజన మహిళ సత్యవతి రోదిస్తున్న తీరు చూపరులను కలచివేసింది. బాధిత కుటుంబాన్ని జడ్డంగి పీహెచ్సీ వైద్యాధికారి పావని, పరామర్శించి ధైర్యంగా ఉండాలన్నారు. గ్రామ సర్పంచ్ దాసరి నాగు సత్యవతి కి ప్రభుత్వం తరపున 25 కేజీల బియ్యం, పంచదార, నూనె, నిత్యావసర సరుకులు అందజేశామన్నారు. సత్యవతికి పంచాయతీ తరపున సహకారం అందిస్తామని సర్పంచ్ నాగు తెలిపారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE Jai Bheem

# అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం

## భోపాల్‌లోని సేజ్ యూనివర్సిటీలో జూడో పోటీలకు కే.యూ టీం ఎంపిక



**జై భీమ్ న్యూస్ (కే.యూ క్యాంపస్)**

నవంబర్ 13 నుంచి నవంబర్ 14 మధ్య భోపాల్‌లోని సేజ్ యూనివర్సిటీలో జరగు జూడో (పురుషుల) పోటీలకు కాకతీయ యూనివర్సిటీ టీం ఎంపిక చేసినట్లు విశ్వవిద్యాలయ క్రీడా కార్యదర్శి ఆచార్య వై. వెంకయ్య ఒక ప్రకటనలో తెలిపారు. వీరిలో విశ్వవిద్యాలయ వ్యాయమ కళాశాల నుంచి ఎం. సాయి కిరణ్ నాయక్, హన్మకొండ కాకతీయ ప్రభుత్వ డిగ్రీ కాలేజీ నుంచి ఎల్. లక్ష్మణ్, ఎం. ధీరజ్, వాగ్దేవి డిగ్రీ కాలేజీ నుంచి పి. శివాజీ, ఎల్. బి. కాలేజీ నుంచి ఎం. ధర్శిత్ నాయక్, వరంగల్ సి.కే.ఎం. కాలేజీ నుంచి బి. జయదీప్ ఉన్నట్లు వెల్లడించారు. వీరికి హన్మకొండ వాగ్దేవి డిగ్రీ అండ్ పి.జి. కాలేజీ వ్యాయమ అధ్యాపకులు పి. కిషన్ కోచ్ మరియు మేనేజర్‌గా వ్యవహరిస్తారని ఆచార్య వై. వెంకయ్య తెలిపారు.

## యువతి యువకుల్లో వివేకానందుని స్ఫూర్తిని నింపాలి

**జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**



**వరంగల్, నవంబర్ 12 (జై భీమ్ న్యూస్)**

వరంగల్ పోతన ఆడిటోరియంలో జిల్లా యువజన, క్రీడల శాఖ ఆధ్వర్యంలో జిల్లాస్థాయి యువజన ఉత్సవాలలో భాగంగా స్వామి వివేకానందుని జయంతిని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, అదనపు కలెక్టర్ జి. సంధ్యారాణి హాజరై వివేకానందుని చిత్రపటానికి పూలమాలలు సమర్పించి, జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ యువత దేనికీ భయపడకూడదు. ప్రతి సవాలును ధైర్యంగా ఎదుర్కోవాలి. తల్లిదండ్రులను గౌరవించి, ప్రేమతో నడుచుకోవాలి. యువతీ యువకుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీయడానికి క్రీడలు కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. ఆమె ఇంకా పేర్కొంటూ, క్రీడల్లో పాల్గొనే విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెరుగుతుంది. విద్యార్థి దశ నుండే క్రీడలతో అనుబంధం కలిగినవారు జీవితంలో విజయాలు సాధించగలరని చెప్పారు. చదువుతోపాటు ఆటలు, పోటీల్లో రాణించడం ద్వారా యువత మానసిక ఉల్లాసాన్ని పొందుతుందని, ఇక్కడ గెలిచిన విద్యార్థులు రాష్ట్ర, జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరిచి వరంగల్‌కు కీర్తి తీసుకురావాలని ఆమె ఆకాంక్షించారు. ఈ సందర్భంగా క్రీడల్లో గెలుపొందిన విద్యార్థులకు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద చేతుల మీదుగా బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ జి. సంధ్యారాణి, జిల్లా యువజన, క్రీడల అధికారి అనిల్ కుమార్, ప్రిన్సిపాల్ భుజంగారెడ్డి, సైన్స్ కోఆర్డినేటర్ శ్రీనివాస్, జాతీయ యువజన అవార్డు గ్రహీత శ్రీకాంత్, జాతీయ జానపద కళాకారుడు ఆకులపల్లి కరుణాకర్, రాజేందర్, మౌనిక పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి నాగేష్, రాజేందర్ రెడ్డి, చిరంజీవి న్యాయనిర్ణేతలుగా వ్యవహరించారు.

## సీనియర్ అసిస్టెంట్లకు సూపరింటెండెంట్ పదోన్నతులు



**మహబూబాబాద్, నవంబర్ 12 (జై భీమ్ న్యూస్)**

వివిధ జిల్లాలలో పనిచేస్తున్న సీనియర్ అసిస్టెంట్లకు సూపరింటెండెంట్ పదోన్నతులు లభించాయి. జిల్లాకు కేటాయించిన ఉద్యోగులకు బుధవారం జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ నియామక ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లాలో కొత్తగా నియమితులైన 12 మంది సూపరింటెండెంట్లను జిల్లా ప్రజా పరిషత్ మరియు మండల ప్రజా పరిషత్ కార్యాలయాలలో నియమించారు. వీరిలో బి. వీరభద్రరావు (మహబూబాబాద్ మండల ప్రజా పరిషత్), జి. మల్లికార్జునరావు (జిల్లా ప్రజా పరిషత్), నాగమల్లేశ్వరరావు (కురవి మండల ప్రజా పరిషత్), ఏ. పృద్వీరాజ్ (గూడూరు మండల ప్రజా పరిషత్), సి.హెచ్. శ్రీనివాస్ (కేసముద్రం మండల ప్రజా పరిషత్), ఎం. కృష్ణ (గంగారం మండల ప్రజా పరిషత్), సిద్ది శ్రీనివాస్ (దంతాలపల్లి మండల ప్రజా పరిషత్), కె. జయ (కొత్తగూడ మండల ప్రజా పరిషత్), ఎస్. మహేందర్ రెడ్డి (పెద్దవంగర మండల ప్రజా పరిషత్), డి. శైలజ కుమారి (చిన్నగూడూరు మండల ప్రజా పరిషత్), పి. రేణుక దేవి (నరసింహులపేట మండల ప్రజా పరిషత్), డి. రాజేశ్వరీ (తొర్రూరు మండల ప్రజా పరిషత్) ఉన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ కొత్తగా పదోన్నతి పొందిన సూపరింటెండెంట్లను అభినందించి, బాధ్యతతో పనిచేయాలని సూచించారు.

**జిల్లా అదనపు కలెక్టర్ చేతుల మీదుగా వారోత్సవాల పోస్టర్ ఆవిష్కరణ**



**హన్మకొండ, నవంబర్ 12 (జై భీమ్ న్యూస్)**

తెలంగాణ ప్రభుత్వం మహిళ, శిశు, దివ్యాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో హనుమకొండ జిల్లాలో అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం ఈ నెల 19న ఘనంగా నిర్వహించనున్నారు. అక్టోబర్ 1న జరగాల్సిన ఈ దినోత్సవం కొన్ని అనివార్య కారణాల వల్ల వాయిదా పడగా, రాష్ట్ర ప్రభుత్వం నవంబర్ 19న జరపాలని నిర్ణయించింది. ఈ దినోత్సవాన్ని పురస్కరించుకొని నవంబర్ 12 నుండి 19 వరకు వయోవృద్ధుల వారోత్సవాలు వివిధ కార్యక్రమాలతో జరపనున్నారు. జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఆదేశాల మేరకు జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వెంకట్ రెడ్డి పోస్టర్ లాంచింగ్ చేసి వారోత్సవాలకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా జిల్లా సంక్షేమ అధికారి జయంతి మాట్లాడుతూ వృద్ధుల సంక్షేమం కోసం సామాజిక అవగాహన పెంపొందించడమే ఈ వారోత్సవాల ముఖ్య ఉద్దేశమని తెలిపారు.

**వారోత్సవాల షెడ్యూల్:**

నవంబర్ 13: Active Ageing అంశంపై ఇస్కాన్ సంస్థ ఆధ్వర్యంలో అవగాహనా సదస్సు.

నవంబర్ 14: వృద్ధాశ్రమాల్లో వయోవృద్ధుల క్రీడా, సాంస్కృతిక కార్యక్రమాలు మరియు వాక్‌థాన్ ర్యాలీ.

నవంబర్ 15: తల్లిదండ్రుల పోషణ మరియు సంక్షేమ చట్టం–2007, ఆరోగ్య సంరక్షణపై అవగాహన సదస్సు.

నవంబర్ 17%–%18: సర్పంచులు, పంచాయతీ కార్యదర్శుల కోసం తల్లిదండ్రుల సంరక్షణ చట్టం%–%2007 మరియు ఎల్డర్ లైన్ టోల్‌ఫ్రీ నంబర్ 14567పై అవగాహన సదస్సులు.

నవంబర్ 1: జిల్లా స్థాయిలో అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం ముగింపు కార్యక్రమం.

ఈ కార్యక్రమంలో ఆర్‌డీవో రాథోర్ రమేష్, ఎఫ్ఆర్ఓ రవికృష్ణ, సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ సభ్యులు యుగేందర్, రవీందర్ గౌడ్, లక్ష్మీనారాయణ, శంకరయ్య, సంపత్, నర్సింహులు తదితరులు పాల్గొన్నారు. హనుమకొండ జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వయోవృద్ధుల హక్కులు, ఆరోగ్యం, గౌరవం మరియు భద్రతపై అవగాహన కల్పించేలా ఈ వారోత్సవాలను అర్థవంతంగా నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు.

## బీసీలను విభజిస్తూ కుట్రలు చేస్తున్న ఆధిపత్య కులాలు



**జై భీమ్ న్యూస్ (కే.యూ క్యాంపస్)**

బీసీలను కులాలవారిగా, ఇంట్లోని అన్నదమ్ములను సైతం వదలకుండా విభజించు–పాలించు అనే పద్ధతిలో అగ్రవర్ణ కులాలు కుట్రలు చేస్తున్నాయని శాసనమండలి ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనాచారి అన్నారు. బుధవారం కాకతీయ యూనివర్సిటీలోని ఎస్‌డీఎల్‌సీ ప్రాంగణంలో కాకతీయ యూనివర్సిటీ బీసీ జేఏసీ విద్యార్థి చైర్మన్ ఆరేగంటి నాగరాజు గౌడ్ బీసీలకు విద్యా, ఉద్యోగ, స్థానిక సంస్థల కోటాలో 42 శాతం రిజర్వేషన్లను కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో బీసీ రిజర్వేషన్ల బిల్లును ప్రవేశపెట్టి ఆమోదింపజేసిన బీసీ బిల్లును కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగ సవరణ చేసి 9వ షెడ్యూల్‌లో చేర్పించాలనే డిమాండ్‌తో నేతృత్వంలో చేపట్టిన బీసీ రిజర్వేషన్ల ధర్మ పోరాట దీక్ష కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సిరికొండ మధుసూదనాచారి బీసీ విద్యార్థి జేఏసీ చేపట్టిన ధర్మ పోరాట దీక్షకు పూర్తి సంఘీభావం తెలిపి, దీక్షలో పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కొరకు పరాయి దేశస్తుడిపై పోరాడిన భారతదేశ ప్రజలు నేడు వారి హక్కుల కోసం భారతదేశంలోని ఆధిపత్య కులాలపై పోరాటం చేయాల్సిన దుస్థితి దాపురించిందని ఆవేదన వ్యక్తం చేశారు. దేశ సంపదను సృష్టించే బీసీలకు రాజకీయ రిజర్వేషన్లు లేని కారణంగా అన్ని రంగాల్లో వెనుకబడి పోతున్నారని, సంపదను సృష్టించేది బీసీలైతే రాజ్యాధికారాన్ని చేబూనిన ఆధిపత్య కులాలు ఆ సంపదను కొల్లగొట్టుతున్నాయన్నారు. బీసీలు ఏకం కాకుండా వారిలోని ఐక్యతను విచ్ఛిన్నం చేస్తూ రాజకీయ పబ్బం గడుపుకుంటున్న ఆధిపత్య కులాల కుట్రలను బీసీ సమాజం ఎప్పటికప్పుడు ఎండగట్టాలని బీసీ జేఏసీ నేతలకు ఆయన సూచించారు. తెలంగాణ తరహాలో ఉవ్వెత్తున లేస్తున్న బీసీ ఉద్యమాన్ని నీరుగార్చేందుకు అగ్రవర్ణాల కులాలు కుట్రలు చేస్తున్నాయని, తస్మాత్ జాగ్రత్త! బీసీ ఉద్యమ నేతలు గ్రహించి వారి ఉచ్చులో పడవద్దన్నారు. ఈ కార్యక్రమంలో కే.యూ ఈసీ మెంబర్ బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ చిర్ర రాజు గౌడ్, పరకాల మాజీ చైర్మన్ సోధా రామకృష్ణ, బీసీ జేఏసీ జిల్లా వర్కింగ్ చైర్మన్ దొడ్డేపల్లి రఘుపతి, బీసీ జేఏసీ వైస్ చైర్మన్ బోనగాని యాదగిరి గౌడ్, దివ్యాంగుల సంఘం అధ్యక్షులు రాములు, అజయ్, రాజశేఖర్, అన్వేష్, రవితేజ, నితిన్, వరుణ్ సాయి, బస్కా నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఎపికి మరో పెద్ద కంపెనీ రాక

**ఎక్స్ వేదికగా మంత్రి లోకేశ్ వెల్లడి**

**అమరావతి,నవంబర్12(జై భీమ్ న్యూస్):**

ఏపీలో కూటమి ప్రభుత్వ పాలన ప్రారంభమైనప్పటి నుంచి విదేశీ పెట్టుబడులు క్యూ కడుతున్నాయి. తాజాగా మరో పెద్ద ప్రాజెక్ట్ రాష్ట్రాని రానుందని ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ 'ఎక్స్' వేదికగా వెల్లడించారు. 2019లో కొత్త కంపెనీలను ఆపేసిన ఆ ప్రాజెక్ట్.. ఈసారి తుపాన్‌లా భారీ పెట్టుబడులతో రాష్ట్రానికి రాబోతోందని ఆయన అన్నారు. దీనిపై గురువారం ఉదయం 9 గంటలకు మరిన్ని వివరాలు వెల్లడిస్తామని లోకేశ్ తెలిపారు. ÷ుశాఖపట్నంలో ఈ నెల 14, 15 తేదీలలో భారత పరిశ్రమల సమాఖ్య సదస్సు నిర్వహించనున్నట్టు మంత్రి లోకేశ్ చెప్పారు. పెట్టుబడులకు ఏపీ ఎంతో అనుకూలం అన్న మంత్రి.. ఈ సదస్సుకు పెట్టుబడిదారులను ఆహ్వానించామన్నారు. ఇందుకోసం విదేశీ సంస్థల ప్రతినిధులు హాజరవుతున్నారని ఆయన వెల్లడించారు. ఈ నేపథ్యంలో రాష్ట్రానికి పెద్దఎత్తున పరిశ్రమలు వస్తున్నాయని స్పష్టం చేశారు. టీసీఎస్, కాగ్నిజెంట్ వంటి సంస్థలు రాష్ట్రానికి రానున్నాయని ఈ సందర్భంగా లోకేశ్ తెలిపారు. అయితే.. రాబోయే పెట్టుబడులకు త్వరితగతిన వసతులు కల్పించడం ఎంతో ముఖ్యమన్నారు. ఇందుకోసం తగిన లక్ష్యాలు నిర్దేశిరచుకుని ముందుకెళ్తున్నామని ఆయన చెప్పుకొచ్చారు. రాష్ట్రానికి రాబోతున్న వాటిలో ఐటీ, తయారీ, సేవలు, పర్యాటక రంగాలు కీలకమని మంత్రి అన్నారు.

## పింగిళి ప్రభుత్వ మహిళా కళాశాల జాతీయ సదస్సు బ్రోచర్‌ను ఆవిష్కరించిన ఎంపీ డా. కడియం కావ్య



**హన్మకొండ, నవంబర్ 12 (జై భీమ్ న్యూస్)**

పింగిళి ప్రభుత్వ మహిళా కళాశాల (స్వయం ప్రతిపత్తి) హనుమకొండ రాజనీతి శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో డిసెంబర్ 11 మరియు 12 తేదీలలో జరగనున్న రెండు రోజుల జాతీయ సదస్సు బ్రోచర్‌ను వరంగల్ లోక్‌సభ సభ్యురాలు డా. కడియం కావ్య ఆవిష్కరించారు. ఈ సదస్సు "ఇండియా ఏ2047 – రియలైజింగ్ ది విజన్ ఆఫ్ ఎ డెవలప్డ్, ఈక్విటబుల్ అండ్ సస్టైనబుల్ రిపబ్లిక్" అనే అంశంపై జరగనుంది. ఈ సందర్భంగా ఎంపీ డా. కడియం కావ్య మాట్లాడుతూ పింగిళి కళాశాల విద్యా ప్రమాణాలు అత్యుత్తమంగా ఉన్నాయని, విద్యార్థుల మేధో సామర్థ్యాన్ని పెంపొందించడంలో కళాశాల కీలక పాత్ర పోషిస్తోందని అన్నారు. కళాశాల వివిధ విభాగాల ఆధ్వర్యంలో జరుగుతున్న జాతీయ సదస్సులు విద్యార్థులు, పరిశోధకులు, అధ్యాపకులకు ఎంతో ఉపయోగకరమని అభినందించారు. అదేవిధంగా ఇటీవల అర్థశాస్త్ర విభాగాధిపతి డా. పద్మ ఆధ్వర్యంలో జరిగిన జాతీయ సదస్సుకు సంబంధించిన జర్నల్‌ను కూడా ఆమె ఆవిష్కరించారు. కళాశాల ప్రిన్సిపాల్ లెఫ్టినెంట్ ప్రొఫెసర్ బి. చంద్రమౌళి మాట్లాడుతూ పింగిళి కళాశాలలో అనేక విభాగాల ఆధ్వర్యంలో జాతీయ సదస్సులు నిర్వహించడం ద్వారా విద్యార్థుల్లో పరిశోధనా దృక్పథం పెంపొందుతోందన్నారు. సదస్సు కన్వీనర్, రాజనీతి శాస్త్ర విభాగాధిపతి డా. ఎం. శామ్యూల్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ, ఈ సదస్సు ఐసీఎస్ఎస్ఆర్, టిజిసిహెచ్ఈ సౌజన్యంతో నిర్వహించబడుతుందని తెలిపారు. భారత్ స్వాతంత్ర్యం పొందిన 100 సంవత్సరాల సందర్భంలో, అభివృద్ధి, సమానత్వం, స్థిరత్వం దిశగా దేశ భవిష్యత్తుకు మార్గదర్శక చింతనగా ఈ సదస్సు నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డా. జి. సుహాసిని, ఐక్యూ ఏసీ కోఆర్డినేటర్ డా. డి. సురేష్ బాబు, అధ్యాపకులు డా. కె. శ్రీనివాస్, డా. డి. రామకృష్ణ, డా. పి. పద్మ, డా. రేణుకతో పాటు వివిధ విభాగాధిపతులు పాల్గొన్నారు.

## కే.యూ తెలుగు విభాగం అందె శ్రీ స్మరణ సభలో ఘన నివాళులు

**జై భీమ్ న్యూస్ (కే.యూ క్యాంపస్)**




కాకతీయ విశ్వవిద్యాలయం తెలుగు విభాగం ఆధ్వర్యంలో ప్రముఖ కవి, గేయ రచయిత అందె శ్రీ కి స్మరణ సభ నిర్వహించి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా తెలుగు విభాగాధిపతి డా. మామిడి లింగయ్య మాట్లాడుతూ, "అందె శ్రీ కవిత్వం తెలంగాణ భాష, భావజాలం, సాంస్కృతిక మన్ననలకు ప్రతీక. అందె శ్రీ సాహిత్యం ప్రజా చైతన్యానికి అద్దం పట్టినది. ఆయన పద్యం ప్రతి సామాన్యుడి నోటి మాటగా నిలిచిపోయింది" అని పేర్కొన్నారు. ఆయన గీతాలు ప్రజల హృదయాల్లో ఎప్పటికీ మార్మోగుతూనే ఉంటాయని అన్నారు. ఈ తెలుగు విభాగం బోర్డ్ ఆఫ్ స్టడీస్ ఛైర్మన్ కే.యూ పాలక మండలి సభ్యులు చిర్ర రాజు, అధ్యాపకులు డా. కర్రె సదశివ్, డా. సంగాల కోమల, డా. బానోత్ స్వామి పరిశోధక విద్యార్థులు, పీజీ విద్యార్థులు పాల్గొని, అందె శ్రీ రచనల నుండి ఎన్నో గీతాలను పఠించి ఆయన సాహిత్య ప్రతిభను స్మరించారు. చివరిగా అందరూ అందె శ్రీ ఆత్మకు శాంతి కలగాలని ఆకాంక్షిస్తూ రెండు నిమిషాల మౌనం పాటించారు.

# అభివృద్ధి పనులను యుద్ధప్రాతిపదికన చేపట్టాలి







మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

**జై భీమ్ న్యూస్ (ములుగు/తాడ్వాయి)**

శ్రీ సమ్మక్క సారలమ్మ దేవాలయం అభివృద్ధి పనులను యుద్ధప్రాతిపదికన చేపట్టి ఎట్టిపరిస్థితుల్లోనూ డిసెంబర్ 20 లోగా పూర్తి చేయాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆదేశించారు. బుధవారం ములుగు జిల్లా ఎస్.ఎస్. తాడ్వాయి మండలం మేడారం కు హెలికాప్టర్‌లో 11 గంటల 30 నిమిషాలకు చేరుకున్న రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, ఎస్సీ, ఎస్టీ, గిరిజన సంక్షేమ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు పోరిక బలరాం నాయక్, చీఫ్ మినిస్టర్ ప్రిన్సిపల్ సెక్రెటరీ కే.ఎస్. శ్రీనివాసరాజు కు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఎస్.పి. శబరిష్ పుష్ప గుచ్ఛాలు ఇచ్చి ఘన స్వాగతం పలికారు. అనంతరం రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పర్యావరణ, అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ, రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, ఎస్సీ, ఎస్టీ, గిరిజన సంక్షేమ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు పోరిక బలరాం నాయక్ లు మేడారం శ్రీ సమ్మక్క సారలమ్మ అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం శ్రీ సమ్మక్క సారలమ్మ దేవాలయం అభివృద్ధి పనులను మంత్రులు క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. అనంతరం మంత్రులు మేడారం హరిత కాకతీయ హొటల్‌లో మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్‌తో కలసి సంబంధిత శాఖల ఉన్నత స్థాయి అధికారులు, గుత్తేదార్లతో మేడారం జాతర అభివృద్ధి పనుల పురోగతి, మాస్టర్ ప్లాన్ రూపకల్పనపై కూలంకషంగా సమీక్షించి సమర్థవంతంగా నిర్వహించుటకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ మేడారంలో కొనసాగుతున్న అభివృద్ధి పనులపై ప్రాకారం లోపల సివిల్ పనులు, గద్దెల ఎత్తు పెంచడం, నిర్మాణం, ప్రధాన ద్వారాలు, ఆర్చ్, 4 వాచ్ టవర్లు, ప్రాకారానికి చుట్టూ సీసీ రోడ్డు పనులను సమాంతరంగా చేపట్టి నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలన్నారు. దీనికితోడుగా గ్రీనరీ, ప్లాంటేషన్ చేయాలన్నారు. కావలసిన గ్రానైట్ వేగవంతంగా తెప్పించుకోవాలని అన్నారు. మెన్ మెటీరియల్ పెంచి 24 గంటలు పనులు జరగాలన్నారు. మేడారంలో రోడ్డు నిర్మాణ పనులు డివైడర్లు, ప్లాంటేషన్‌తో సహా నెల రోజుల్లో పూర్తి కావాలి. మాస్టర్ ప్లాన్ లో భాగంగా మొదటి విడతలో క్యూ లైన్ షెడ్స్, 4 రోడ్డు లైన్ల విస్తరణ, టెంపుల్ అభివృద్ధి, గద్దెల వద్ద భక్తుల కెపాసిటీ 3 వేల నుండి 10 వేలకు పెంచనున్నట్లు తెలిపారు. 19 ఎకరాలు భూ సేకరణ ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. ముఖ్యమంత్రి కోరిన విధంగా జంపన్నవాగు పై చెక్ డ్యామ్‌ల ఏర్పాటుకు ఇరిగేషన్ అధికారులు తక్షణమే ప్రతిపాదనలు రూపొందించాలన్నారు. శాశ్వత బస్టాండ్ ఏర్పాటుకు ప్రతిపాదించాలని, పర్యాటక శాఖ ద్వారా జంపన్నవాగు అభివృద్ధి, సుందరీకరణ ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. పశు సంవర్ధక శాఖ ద్వారా 4 అధునాతన పశు వైద్యశాలల ఏర్పాటు చేయాలని తెలిపారు. మేడారం చుట్టుప్రక్కల రహదారులకు మరమ్మతులు చేయాలి. మేడారం కు వచ్చే ప్రధాన రహదారిలో ఎలాంటి అడ్డంకులు ఉండకుండా ప్రధాన రహదారిలో అక్కడక్కడ మిగిలి ఉన్న పనులతో పాటు మల్లంపల్లి బ్రిడ్జి, కటాక్షపూర్ బ్రిడ్జి పై ప్రత్యేక శ్రద్ధ చూపి డిసెంబర్ 15 లోగా పూర్తి కావాలని నేషనల్ హైవే అధికారులను ఆదేశించారు. అభివృద్ధి పనుల ప్రగతిని పరిశీలించేందుకు ఈ నెల 22న వస్తామని, నిర్దేశిత ఆయా పనులు పూర్తి కావాలని అన్నారు. నాణ్యతతో రాజీపడేది లేదని, తేడా వస్తే ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో చీఫ్ మినిస్టర్ ప్రిన్సిపల్ సెక్రెటరీ కే.ఎస్. శ్రీనివాసరాజు, దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయ్యర్, దేవాదాయ శాఖ కమిషనర్ ఎస్. హరీష్, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఎస్. స్నేహ శబరిష్, డి.ఎఫ్.ఓ రాహూల్ కిషన్ జాదవ్, అదనపు కలెక్టర్లు (రెవెన్యూ) సి.హెచ్. మహేందర్ జి, (స్థానిక సంస్థలు) సంపత్ రావు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, ఆర్ అండ్ బి, పి.ఆర్.ఈ.ఎన్.సి, ఆర్డీఓ వెంకటేష్, ప్రజా ప్రతినిధులు, పూజారులు, జిల్లా అధికారులు, ఆర్కిటెక్చర్, గుత్తేదారులు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఆలోచనలకు అనుగుణంగా మేడారంలో జరుగుతున్న అభివృద్ధి పనులను జాతరకు పక్షం రోజుల ముందుగానే అన్ని పనులను పూర్తి చేస్తామని, గిరిజన పూజార్ల సూచన మేరకే పునరుద్ధరణ పనులు చేపడుతున్నామని అన్నారు. ముందస్తు మొక్కులు చెల్లించుకునే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పనులను పూర్తి చేస్తామని అన్నారు. వచ్చే రెండు వందల సంవత్సరాల కాలం పాటు శాశ్వతంగా నిలిచిపోయే విధంగా అభివృద్ధి పనులను చేపట్టడం జరుగుతుందని, 25 రోజుల క్రితం పనులు ప్రారంభం కాగా ఆయా పనులు వేగవంతంగా జరుగుతున్నాయని స్పష్టం చేశారు. ముందస్తు ప్రణాళిక సిద్ధం చేసుకుని అభివృద్ధి పనులను చేపట్టడం జరిగిందని, భవిష్యత్తులో 10 కోట్ల మంది భక్తులకు సరిపోయే విధంగా అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నామని తెలిపారు. మేడారంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, మేడారం మాస్టర్ ప్లాన్ పై త్వరలో ముఖ్యమంత్రి సమక్షంలో సమీక్ష సమావేశం నిర్వహించడం జరుగుతుందని, ఎంత డబ్బు ఖర్చు అయినా అభివృద్ధి కార్యక్రమాలను కొనసాగిస్తూనే పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. గిరిజనుల సాంప్రదాయాలకు అనుగుణంగా అమ్మవార్ల గద్దెల ప్రాంతాన్ని తీర్చిదిద్దుతామని, అన్ని పనులను పూర్తి చేసి రానున్న మేడారం మహా జాతరను విజయవంతం చేస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు అభివృద్ధి కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతున్నాయని, గతంలో జరగని అభివృద్ధి కార్యక్రమాలను నేటి ప్రజా ప్రభుత్వం చేస్తున్నదని వివరించారు. చరిత్రలో నిలిచిపోయే విధంగా అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని, రాష్ట్ర పండుగగా గుర్తించిన మేడారం సమ్మక్క సారలమ్మ జాతరను జాతీయ పండుగగా గుర్తించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. అభివృద్ధి కార్యక్రమాలను సంబంధిత అధికారులు నిర్లక్ష్యం చేయకుండా నిర్దేశించిన సమయంలో సమన్వయంతో పూర్తి చేయాలని సూచించారు. రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి ఏ. లక్ష్మణ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమ్మవాళ్లను దర్శించుకుని అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారని అన్నారు. చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలకు అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని ఆయన కోరారు. రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ, గ్రామీణ అభివృద్ధి గ్రామీణ నీటి సరఫరా మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క మాట్లాడుతూ దేవుళ్ల ప్రాంతాలలో గిరిజనుల సాంప్రదాయ పద్ధతి ప్రకారమే గద్దెల పునరుద్ధరణ పనులు కొనసాగుతున్నాయని, గిరిజనుల అస్తిత్వం, ఆత్మగౌరవానికి విలువలు ఇస్తూనే పనులు చేపడుతున్నట్లు, మరో వారం రోజుల్లో గద్దెల ప్రాంతం ఒక రూపానికి వస్తుందని వివరించారు. భక్తులు విశ్వాసం నమ్మకంతో అమ్మవార్లను దర్శించుకోవడానికి వస్తున్నారని, వారి విశ్వాసం దెబ్బ తినకుండా ఆదివాసీల అస్తిత్వం కాపాడుకుంటూ పనులు పూర్తి చేస్తామని అన్నారు. మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ మాట్లాడుతూ అభివృద్ధి పనులను ప్రణాళికాబద్ధంగా చేపట్టి అనుకున్న సమయంలోగా పూర్తి చేయాలన్నారు. ముఖ్యంగా ట్రాఫిక్ నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. అనంతరం సాయంత్రం 3 గంటల 40 నిమిషాలకు మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, చీఫ్ మినిస్టర్ ప్రిన్సిపల్ సెక్రెటరీ కే.ఎస్. శ్రీనివాసరాజు, దేవాదాయ శాఖ కమిషనర్ ఎస్. హరీష్ హెలికాప్టర్ ద్వారా హైదరాబాద్ కు బయలుదేరి వెళ్లారు.



# తమది పేదల ప్రభుత్వం

పేదల సొంతింటి కలను సాకారం చేస్తున్నాం
దేవగుడిపల్లిలో గృహప్రవేశాల కార్యక్రమంలో చంద్రబాబు
జగన్ హయాంలో అంతా విధ్వంసమేనని విమర్శలు

**అన్నమయ్య,నవంబర్12(జై భీమ్ న్యూస్):**

తమది పేదల ప్రభుత్వమని.. వారికి న్యాయం చేసేందుకు పనిచేస్తామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. పేదల సొంతింటి కలను సాకారం చేస్తున్నామని అన్నారు. చిన్నమండెం మండలం దేవగుడిపల్లిలో గృహప్రవేశాల కార్యక్రమంలో సీఎం పాల్గొన్నారు. మూడు లక్షల గృహాలను వర్చువల్‌గా ముఖ్యమంత్రి ప్రారంభించారు. 17 నెలల్లో ఇళ్లు పూర్తిచేసి లబ్దిదారులకు పంపిణీ చేశారు. అనంతరం ప్రసంగించిన సీఎం చంద్రబాబు ఇళ్లు లేని పేదల పేర్లు నమోదు చేస్తున్నామని పేర్కొన్నారు. ఆయా కుటుంబాలను కలిపేందుకు పక్కపక్కనే రెండు ఇళ్లు ఇస్తామని స్పష్టం చేశారు. ఇంటిపై సోలార్ పెట్టుకునేలా ప్రోత్సహిస్తామని ప్రకటించారు. ఇళ్లపై, పొలాల్లో కరెంట్ తయారు చేయిస్తున్నామని వివరించారు. సోలార్, విండ్, వాటర్‌తో విద్యుత్ ఉత్పత్తి చేస్తున్నామని చెప్పుకొచ్చారు. బుధవారం అన్నమయ్య జిల్లాలో సీఎం చంద్రబాబు పర్యటించారు. ఆర్థిక ఇబ్బందులున్నా పథకాలు అమలు చేస్తున్నామని ఉద్ఘాటించారు. ఒక్కరోజే రాష్ట్రంలో మూడులక్షల ఇళ్లకు గృహ ప్రవేశాలు చేయిస్తున్నామని వివరించారు. మిగిలిన ఇళ్లు కూడా వేగంగా పూర్తి చేసి త్వరలోనే అప్పగిస్తామని స్పష్టం చేశారు. నిన్న(మంగళవారం) కనిగిరిలో 97 పరిశ్రమలు ప్రారంభించామని తెలిపారు. ప్రతి కుటుంబంలో ఒక పారిశ్రామికవేత్త తయారు కావాలని సూచించారు. ప్రతి నియోజకవర్గంలో ఓ÷ూఓఇ పార్కులు ఏర్పాటు చేస్తామని ఉద్ఘాటించారు.మహిళలను పారిశ్రామికవేత్తలుగా తయారుచేసే బాధ్యత తనదని పేర్కొన్నారు. 2029 నాటికి పేదలకి సొంతిల్లు ఉండాలనేది తన లక్ష్యమని నొక్కిచెప్పారు. ఇళ్లు అంటే నాలుగు గోడలు కాదని.. భవిష్యత్‌కు భద్రత అని అభివర్ణించారు. జగన్‌పై సీఎం చంద్రబాబు షాకింగ్ కామెంట్స్ చేశారు. జగన్‌రెడ్డి ఐదేళ్లలో ఏపీని నాశనం చేశారని ధ్వజమెత్తారు. వైసీపీ హయాంలో ఆర్థికంగా రాష్ట్రం దివాళా తీసిందని విమర్శించారు. ఏపీని తాకట్టు పెట్టి అప్పులు తెచ్చారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రప్రభుత్వ నిధులను కూడా జగన్ పక్కదారి పట్టించారని దుయ్యబట్టారు. కేంద్ర పథకాల్లో రాష్ట్ర వాటా ఇవ్వకుంటే ఏపీకే నష్టమని చెప్పుకొచ్చారు. వైసీపీ పాలనలో రాష్ట్ర వాటా ఇవ్వక చాలా నష్టపోయామని ఆవేదన వ్యక్తం చేశారు. వైసీపీ హయాంలో 4.73 లక్షల ఇళ్లను రద్దు చేశారని మండిపడ్డారు. ఇళ్ల నిర్మాణ వ్యవస్థను పూర్తిగా భ్రష్టుపట్టించారని ÷ర్ అయ్యారు. వైసీపీ పాలనలో నివాస యోగ్యం కాని ప్రాంతంలో ఇళ్ల స్థలాలు ఇచ్చారని ఆరోపించారు. పేదల ఇళ్ల నిర్మాణానికి ఇచ్చే ఇసుకలోనూ జగన్, ఆయన అనుచరులు దోచుకున్నారని ఆక్షేపించారు. ముస్లింలకు కూడా అందరితో సమానంగా ఇళ్లు కేటాయిస్తామని స్పష్టం చేశారు. వచ్చే ఏడాది నాటికి 5.90 లక్షల గృహప్రవేశాలు చేయిస్తామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

# వేములవాడలో దర్శనాలు నిలిపివేత

ఎల్‌ఈడి స్క్రీన్ పై రాజరాజేశ్వరుడి దర్శనం



**వేములవాడ, నవంబర్ 12 (జై భీమ్ న్యూస్)**

దక్షిణ కాశిగా పేరుగాంచిన వేములవాడ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో భక్తుల దర్శనాలను బుధవారం తెల్లవారుజాము నుంచి నిలిపివేశారు. ఆలయ అభివృద్ధి పనులు వేగవంతంగా కొనసాగుతున్న నేపథ్యంలో, భక్తుల భద్రతను దృష్టిలో ఉంచుకొని ఈ నిర్ణయం తీసుకున్నారు. ఆలయ ప్రధాన గేటు వద్ద మరియు పరిసర ప్రాంతాల్లో భక్తులు లోపలికి ప్రవేశించకుండా ఇనుప రేకులు అమర్చారు. అయితే, భక్తులు స్వామివారి దర్శనం పొందేందుకు సౌకర్యంగా ఆలయ ముందు భాగంలో ఉన్న ప్రచార రథం వద్ద పెద్ద ఎల్‌ఈడి స్క్రీన్ ఏర్పాటు చేశారు. దాని ద్వారా భక్తులు స్వామివారి ప్రత్యక్ష దర్శనం పొందగలుగుతున్నారు. ఇకపోతే, భీమేశ్వరాలయంలో భక్తుల దర్శనాలు, కోడె మొక్కుల కార్యక్రమాలు సాధారణంగా కొనసాగుతున్నాయి. ఆర్జిత సేవలు కూడా అక్కడే నిర్వహిస్తున్నారు. గత నెల రోజులుగా వేములవాడ ఆలయ పరిసరాల్లో అభివృద్ధి పనుల భాగంగా కూల్చివేతలు జరుగుతున్నాయి. ఈ క్రమంలో, ఆలయం దక్షిణ, ఉత్తర ప్రాకారాల వద్ద నిర్మాణాలు తొలగించగా, పడమర వైపు నైవేద్యశాల, ఈవో కార్యాలయం కూడా ఖాళీ చేశారు. తాజాగా, పనుల భద్రతార్థం ఈరోజు ఉదయం ప్రధాన గేటు మూసివేయడంతో భక్తుల దర్శనాలు తాత్కాలికంగా నిలిపివేయబడ్డాయి. అధికారుల సమాచారం ప్రకారం, అభివృద్ధి పనులు పూర్తి కాగానే తిరిగి భక్తులకు దర్శనాలు ప్రారంభిస్తారని తెలిపారు.

# వరంగల్‌లో ట్రాఫిక్ ఉల్లంఘనలపై భారీ జరిమానాలు

**వరంగల్, నవంబర్ 12 (జై భీమ్ న్యూస్)**

వరంగల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వాహనదారులపై పోలీసులు కఠిన చర్యలు చేపట్టారు. లైసెన్స్ లేకుండా వాహనం నడిపిన 10 మంది వాహనదారులకు వరంగల్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ కె. లక్ష్మీనారాయణ రూ. 3,000 చొప్పున జరిమానా విధించారు. అదేవిధంగా డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో పట్టుబడిన 45 మందికి మొత్తం రూ. 49,000 జరిమానా విధించినట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా వరంగల్ ట్రాఫిక్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కె. సుజాత మాట్లాడుతూ, ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చర్యలు నిరంతరం కొనసాగుతాయని, ప్రజలు రోడ్డు భద్రత నిబంధనలు పాటించాలని విజ్ఞప్తి చేశారు.

# నాగారం చెరువులో గుర్తు తెలియని మగ శవం లభ్యం

**హసన్‌పర్తి, నవంబర్ 12 (జై భీమ్ క్రైమ్ న్యూస్)**



హనుమకొండ జిల్లా హసన్‌పర్తి మండలం నాగారం గ్రామ శివారులోని చెరువులో గుర్తు తెలియని మగ వ్యక్తి మృతదేహం లభ్యమైంది. బుధవారం మధ్యాహ్నం 2 గంటల సమయంలో నాగారం గ్రామంలోని రజక సంఘం స్మశాన వాటిక సమీపంలో చెరువులో తేలియాడుతూ ఆ మృతదేహాన్ని స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని దర్యాప్తు చేపట్టారు. మృతుడు వయస్సు సుమారు 25 సంవత్సరాలు, ఎత్తు సుమారు 5.6 అడుగులు. నల్ల రంగు జీన్స్ ప్యాంట్, నల్ల రంగు టీ-షర్ట్ ధరించి ఉన్నాడు. మృతుడి ఛాతిపై సంతోష్ కమల అనే టాటూ ఉండగా, కుడిచేయి మరియు మెడ ఎడమ వైపున కూడా టాటూలు ఉన్నాయి. ఎడమ చెవిలో కమ్మ ఉండి, మెడలో వెండి గొలుసు ధరించి ఉన్నట్లు పోలీసులు తెలిపారు. స్థలంలో చేపలు పట్టినట్లు గాలాలు, చేపలతో నిండిన సంచి లభ్యమైందని పోలీసులు పేర్కొన్నారు. మృతుడి ఆచూకీ తెలిసిన వారు హసన్‌పర్తి పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు. సంప్రదించవలసిన ఫోన్ నంబర్లు ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ వి. చెరాలు %-% 87126 85124, ఎస్. రవి, ఎస్ఐ ఆఫ్ పోలీస్ - 87126 85098.

# వరంగల్ నిజాం పాలనపై సమాచార శాఖ అధికారి బుక్

**హైదరాబాద్,నవంబర్12(జై భీమ్ న్యూస్):**

సమాచార పౌర సంబంధాల శాఖ జాయింట్ డైరెక్టర్ కన్నెకంటి వెంకట రమణ రచించిన కాఫీ టేబుల్ బుక్ ను రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణ రావు బుధవారం ఆవిష్కరించారు. డా. బీ.ఆర్ అంబేద్కర్ సచివాలయంలోని తన ఛాంబర్ లో ఏర్పాటు చేసిన ఈ పుస్తకావిష్కరణ కార్యక్రమానికి సమాచార, పౌర సంబంధాల శాఖ స్పెషల్ కమిషనర్ సి.హెచ్. ప్రియాంక కూడా హాజరయ్యారు. వరంగల్ నగరంలో అసఫ్‌జాహిల హయాంలో నిర్మితమైన అద్భుత కట్టడాలు, వరంగల్ కేంద్రం గా పాలనను చేసిన సుబేదారుల వివరాలు వారి చరిత్రతో కూడిన ఈ కాఫీ టేబుల్ బుక్ చరిత్ర పరిశోధకులకు, పోటీ పరీక్షలకు హాజరయ్యే వారికి ఉపయోగపడుతుందని సి.ఎస్ అన్నారు. పౌర సంబంధాల అధికారిగా విధులు నిర్వర్తిస్తూనే చారిత్రక అంశాలతో కూడిన ఈ కాఫీ టేబుల్ బుక్ ను వెలువరించడం అభినందనీయమని సి.ఎస్ ప్రశంసించారు. వరంగల్ అంటే... కాకతీయుల పాలన, వేయిస్తంభాల ఆలయం, ఖిలా వరంగల్, భద్రకాళి ఆలయం వెంటనే మదికి వస్తాయి.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE

# స్మైల్ డిజి స్కూల్ కరస్పాండెంట్‌పై దాడి

**గురువారం వరంగల్ ఉమ్మడి జిల్లాలో ప్రైవేట్ విద్యాసంస్థల బంద్**

**వరంగల్, నవంబర్ 12 (జై భీమ్ న్యూస్)**

హనుమకొండ జిల్లా స్మైల్ డిజి స్కూల్ కరస్పాండెంట్ శ్రీనివాస వర్మపై జరిగిన దారుణ దాడిని ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ప్రైవేట్ విద్యాసంస్థల సంఘాలు తీవ్రంగా ఖండించాయి. ఈ నేపథ్యంలో ఉమ్మడి వరంగల్ జిల్లాలోని అన్ని ప్రైవేట్ విద్యాసంస్థలు (కేజీ నుంచి పీజీ వరకు) గురువారం బంద్ పాటించనున్నట్లు ప్రైవేట్ స్కూల్స్ టీం (పీఎస్టీ), టీపీజెఎంఏ, కుప్మా నాయకులు ప్రకటించారు. ఈ దాడి పట్ల నిరసనగా రేపు ఉదయం 10 గంటలకు హనుమకొండ సుబేదారిలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజ్ వద్ద ప్రైవేట్ స్కూల్స్ కరస్పాండెంట్లు, ఉపాధ్యాయులు, విద్యా సంస్థల ప్రతినిధులు కలిసి నిరసన ర్యాలీ నిర్వహించి జిల్లా కలెక్టర్, జిల్లా పోలీసు అధికారులను కలవనున్నారు. సంఘ నేతలు మాట్లాడుతూ, "ఒక విద్యాసంస్థ కరస్పాండెంట్‌పై జరిగిన ఈ దాడి సమాజంలో విద్యా రంగంపై భయాందోళన కలిగించే ఘటన" అని పేర్కొన్నారు. అలాగే అన్ని జిల్లాల కరస్పాండెంట్లు ఈ ఘటనను ఖండిస్తూ తమ ప్రాంతాల్లో ప్రెస్‌నోట్లు విడుదల చేసి, పూర్తి మద్దతు తెలియజేయాలని పిలుపునిచ్చారు. ఉమ్మడి జిల్లాల ప్రైవేట్ విద్యాసంస్థల




ప్రతినిధులలో టీఆర్ఎస్ఎంఏ అధ్యక్షులు చల్ల నాగార్జున రెడ్డి (వరంగల్), మాదాల సతీష్ (హనుమకొండ), పప్పు వెంకట్ రెడ్డి (జనగామ), ఏకాంతం గౌడ్ (మహబూబాబాద్), వీర మల్లన్న (ములుగు), సాంబయ్య (భూపాలపల్లి)తో పాటు టీపీజెఎంఏ అధ్యక్షుడు సత్యనారాయణ రెడ్డి, కుప్మా ప్రతినిధులు పాల్గొన్నారు.

## మహబూబాబాద్‌లో లాడ్జీలపై పోలీసులు దాడులు : రికార్డుల పరిశీలన



**మహబూబాబాద్, నవంబర్ 12 (జై భీమ్ న్యూస్)**

మహబూబాబాద్ జిల్లా ఎస్పీ శ్రీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఆదేశాల మేరకు, టౌన్ డీఎస్పీ తిరుపతిరావు సూచనల ప్రకారం, పట్టణంలోని పలు లాడ్జీలలో పోలీసులు విస్తృత తనిఖీలు నిర్వహించారు. టౌన్ ఇన్‌స్పెక్టర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ తనిఖీల్లో పట్టణ సీఐ లాడ్జీల రికార్డులను, బస చేసే వారి వివరాలను సమీక్షించారు. వివిధ అవసరాల కోసం జిల్లా కేంద్రానికి వచ్చిన వారు లాడ్జీలలో బస చేస్తుండటంతో, వారి గుర్తింపు పత్రాలు, వివరాలు పరిశీలించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ లాడ్జీల్లో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలకు తావివ్వకూడదు. బస చేసే ప్రతి వ్యక్తి నుండి సరైన గుర్తింపు ధ్రువీకరణ పత్రాలు తీసుకుని, పూర్తి వివరాలు రికార్డుల్లో నమోదు చేయాలి. సీసీ కెమెరాలను సక్రమంగా నిర్వహించాలి. చట్టవిరుద్ధంగా ఎవరికీ గదులు ఇవ్వకూడదు. అనుమానితుల వివరాలను వెంటనే పోలీసులకు తెలియజేయాలి. నిబంధనలు పాటించని వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ తనిఖీల్లో టౌన్ ఎస్‌ఐలు సి.హెచ్. అరుణ్ కుమార్, ఎండీ. అలీం హుస్సేన్, యూ. సూరయ్య మరియు పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## డిజిపి చేతుల మీదుగా ప్రశంస పత్రం అందుకున్న పోలీస్ పీఆర్ఓ మన్నవ మోహన కృష్ణ



**వరంగల్, నవంబర్ 12 (జై భీమ్ క్రైమ్ న్యూస్)**

తెలంగాణ పోలీస్ సురక్ష ఆధ్వర్యంలో రాష్ట్ర పోలీస్ పీఆర్‌ఓలకు హైదరాబాద్ సిటీ పోలీస్ శిక్షణ కేంద్రంలో మూడు రోజుల పాటు పీఆర్ఓ శిక్షణ శిబిరం నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేసిన వరంగల్ పోలీస్ కమిషనరేట్ పీఆర్ఓ మన్నవ మోహన కృష్ణను రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి ప్రశంసిస్తూ ప్రశంసా పత్రం అందజేశారు. ఈ సందర్భంగా డీజీపీ శివధర్ రెడ్డి మాట్లాడుతూ, "పోలీస్ వ్యవస్థను సమాజానికి సానుకూల దృక్కోణంలో పరిచయం చేయడంలో పీఆర్‌ఓల పాత్ర అత్యంత ముఖ్యమైనది" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఐజీ ఎం. రమేష్ రెడ్డి, సీనియర్ పోలీస్ అధికారులు, పీఆర్‌ఓలు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నియంత్రణకు కఠిన చర్యలు : మంత్రి పొన్నం ప్రభాకర్



**హైదరాబాద్, నవంబర్ 12 (జై భీమ్ న్యూస్)**

రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాల నియంత్రణకు ప్రభుత్వం కఠిన చర్యలు చేపట్టనుందని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రకటించారు. రవాణా శాఖ ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన అనంతరం ఆయన మాట్లాడుతూ, రోడ్డు భద్రతను మెరుగుపరచడం, ప్రాణ నష్టం తగ్గించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాల మేరకు రవాణా శాఖ నిరంతర ఎన్‌ఫోర్స్‌మెంట్ కోసం ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక (ప్లాన్ ఆఫ్ యాక్షన్) రూపొందించింది. ఇందులో భాగంగా జిల్లా స్థాయిలో 33 ప్రత్యేక బృందాలు, రాష్ట్ర స్థాయిలో 3 ఫ్లయింగ్ స్క్వాడ్ టీమ్‌లను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వాహనదారులపై కఠిన చర్యలు తీసుకుంటామని, పెనాల్టీలు విధించడంతో పాటు అవసరమైతే వాహనాలను సీజ్ చేయడం కూడా జరుగుతుందని మంత్రి స్పష్టం చేశారు. రోడ్డు భద్రతపై ప్రజల్లో అవగాహన పెంచేందుకు ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆయన పేర్కొన్నారు.

## శంషాబాద్ విమానాశ్రయంలో తనిఖీలు

హైదరాబాద్,నవంబర్12(జై భీమ్ న్యూస్): శంషాబాద్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో భారీగా ఎలక్ట్రానిక్ పరికరాలు పట్టుబడటం కలకలం రేపింది. అబుదాబీ నుండి వచ్చిన ఇద్దరు ప్రయాణికుల వద్ద సుమారు రూ.3 కోట్ల విలువైన వస్తువులను సెంట్రల్ ఇండిస్టియల్ సెక్యూరిటీ ఫోర్స్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. నిందితులను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. నిత్యం ప్రయాణీకులతో రద్దీగా ఉండే శంషాబాద్ విమానాశ్రయంలో అధికారులు కట్టుదిట్టమైన భద్రతా తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో అబుదాబీ నుండి వచ్చిన ఇద్దరు ప్రయాణికుల ప్రవర్తన అనుమానాస్పదంగా కనిపించడంతో సీఐఎస్ఎఫ్ సిబ్బంది వారిని అదుపులోకి తీసుకున్నారు. వారి లగేజీ బ్యాగులను క్షుణ్ణంగా తనిఖీ చేయగా, పెద్ద సంఖ్యలో డ్రోన్లు, ఎలక్ట్రానిక్ స్మార్ట్ వాచ్‌లు, ఖరీదైన ఐఫోన్లు బయటపడ్డాయి.

## 2 నెలల పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలి



**జై భీమ్ న్యూస్ (పెద్దపల్లి)**

పెద్దపల్లి జిల్లాలో జాతీయ ఆరోగ్య మిషన్ కాంట్రాక్ట్ %ఐ% ఔట్‌సోర్సింగ్ విధానంలో పనిచేస్తున్న ఉద్యోగులకు పెండింగ్‌లో ఉన్న 2 నెలల వేతనాలు (సెప్టెంబర్, అక్టోబర్) వెంటనే విడుదల చేయాలని కోరుతూ జీజీహెచ్ పెద్దపల్లి ఆసుపత్రి ముందు బుధవారం మధ్యాహ్నం లంచ్ అవర్‌లో నల్ల రిబ్బన్లు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నర్సింగ్ ఆఫీసర్ సువర్ణ గ్రేసీ మాట్లాడుతూ ప్రతి నెల 1వ తేదీనే వేతనాలు చెల్లించాలి. సుప్రీంకోర్టు తీర్పు మేరకు ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులందరికీ సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలి. మహిళా ఉద్యోగులకు వేతనంతో కూడిన 180 రోజుల సెలవులు మంజూరు చేయాలి. ఎన్‌టీఈపీలో పనిచేస్తున్న ఉద్యోగులకు పెట్రోల్ అలవెన్సులు, 36 నెలల పెండింగ్‌లు వెంటనే చెల్లించాలి. పై సమస్యలన్నీ వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జీజీహెచ్ పెద్దపల్లి పబ్లిక్ హెల్త్ మేనేజర్ సుశీల, నర్సింగ్ ఆఫీసర్లు నవీన్ కుమార్, రాధిక, మాధవి, జ్యోతి, వైష్ణవి, సపోర్టింగ్ స్టాఫ్ సరోజ, కవిత తదితరులు పాల్గొన్నారు.

## ఫారెస్ట్ అధికారులపై గ్రామస్థుల దాడి

**ఆరుగురికి గాయాలు**



**నల్గొండ, నవంబర్ 12 (జై భీమ్ న్యూస్)**

నల్గొండ జిల్లా చందంపేట మండలం గువ్వలగుట్ట వద్ద అటవీ శాఖ అధికారులపై గ్రామస్థులు దాడి చేసిన ఘటన చోటుచేసుకుంది. సమాచారం మేరకు అటవీ శాఖ భూములను దున్నుతున్న గ్రామస్థులపై చర్యలు తీసుకునేందుకు అధికారులు అక్కడకు వెళ్లారు. ఈ సమయంలో అధికారులు అడ్డుకోవడంతో ఆగ్రహించిన గ్రామస్థులు రాళ్లు, కర్రలతో దాడి చేశారు. ఈ దాడిలో ఆరుగురు ఫారెస్ట్ అధికారులకు తీవ్ర గాయాలు కావడంతో వారిని దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. పట్టా కాగితాలు చూపించి దున్నుకోవాలని అధికారులు చెప్పడంతో గ్రామస్థులు ఆగ్రహానికి గురై దాడికి పాల్పడినట్లు తెలిసింది.

## రాంనగర్‌లో దొంగల హల్‌చల్

**తాళం పగులగొట్టి చోరీ యత్నం**





**హన్మకొండ, నవంబర్ 12 (జై భీమ్ క్రైమ్ న్యూస్)**

వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని సుబేదారి పోలీస్ స్టేషన్ హద్దుల్లో రాంనగర్ ప్రాంతంలో దొంగల ముఠా హల్‌చల్ సృష్టించింది. తాళం వేసిన ఇళ్లను టార్గెట్ చేస్తూ చోరీ యత్నానికి పాల్పడిన ఘటన మంగళవారం చోటుచేసుకుంది. రాంనగర్ నివాసి మూడు ఎడ్ల కుమార్ స్వామి (రైల్వే ఉద్యోగి), ఆయన భార్య రజిత (అంగన్‌వాడీ టీచర్) ఉదయం 9 గంటలకు డ్యూటీకి వెళ్లి సాయంత్రం 6 గంటలకు ఇంటికి తిరిగి వచ్చారు. ఈ సమయంలో ఇంటి తలుపు తాళం పగలగొట్టబడినట్లు గమనించిన రజిత వెంటనే సుబేదారి పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న వెంటనే సుబేదారి ఇన్‌స్పెక్టర్ ఎం. రంజిత్ కుమార్ ఆధ్వర్యంలో పోలీసులు, క్లూస్ టీమ్ సంఘటనా స్థలానికి చేరుకుని ఆధారాలు సేకరించారు. ఇన్‌స్పెక్టర్ రంజిత్ కుమార్ మాట్లాడుతూ ౹ ప్రజలందరూ తమ ఇళ్ల వద్ద, కాలనీలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి. అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని సూచించారు. సుబేదారి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

## ఎగ్జిట్ పోల్ ఫలితాలతో బిజెపిలో హుషారు

**సంబరాలు చేసుకునేందుకు సిద్ధం అవుతున్న కాషాయపార్టీ**

**501 కిలోల లడ్డూలను ఆర్డర్ చేసినట్లు సమాచారం**

**పాట్నా,నవంబర్12(జై భీమ్ న్యూస్):**

హోరాహోరిగా సాగిన బిహార్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు ఈ నెల 14న విడుదల కానున్నాయి. చాలావరకు ఎగ్జిట్స్ పోల్స్ ఎన్డీయే కూటమికే పట్టం కట్టాయి. దీంతో భాజపా శ్రేణుల్లో జోష్ నెలకొంది. ఫలితాల రోజు భారీఎత్తున వేడుకలు చేసుకునేందుకుగానూ ఇప్పటినుంచే సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలోనే కాషాయ పార్టీ రాష్ట్ర రాజధాని పట్నాలో 501 కిలోల లడ్డూలను ఆర్డర్ చేసినట్లు సమాచారం. ఫలితాల రోజు మేమంతా హోలీ, దసరా, దీపావళి, ఈద్ పండగలు చేసుకుంటాం. ఎందుకంటే.. ఓటర్లు ఎన్డీయే కూటమి అభివృద్ధికి జైకొట్టారని ఓ భాజపా నేత తెలిపారు. గెలుపు సంబరాల్లో భాగంగా ప్రజలకు పంచేందుకుగానూ తమ పార్టీ ఇప్పటికే 501 కిలోల లడ్డూలను ఆర్డర్ చేసినట్లు వెల్లడించారు. పట్నాలోని ఓ లడ్డూ తయారీదారు ఈ విషయాన్ని ధ్రువీకరించారు. నవంబర్ 14 ఉదయానికి డెలివరీ చేస్తామని చెప్పారు. బిహార్‌లో ఈ నెల 6, 11వ తేదీల్లో రెండు దశల్లో పోలింగ్ నిర్వహించారు. 1951 తర్వాత రాష్ట్ర చరిత్రలోనే అత్యధికంగా దాదాపు 66.91 శాతం పోలింగ్ నమోదైంది. మంగళవారం పోలింగ్ ముగిసిన అనంతరం వివిధ సర్వే సంస్థల ఎగ్జిట్ పోల్స్ అన్నీ కూడా మళ్లీ ఎన్డీయేనే అధికారాన్ని చేజిక్కించుకోబోతోందన్న అంచనాలను వెల్లడించాయి. అయితే, ఆర్జేడీ నేత తేజస్వీ యాదవ్ వీటిని తోసిపుచ్చారు. భాజపా అధిష్ఠానం ఆదేశాల మేరకు సర్వే సంస్థలు నడుచుకున్నాయని ఆరోపించారు. గెలుపు తమదేనని ధీమా వ్యక్తం చేశారు.

# ఓరుగల్లు బిడ్డ కలకోల అనిల్‌కి మాస్టర్ ఆఫ్ లా గోల్డ్ మెడల్





### న్యూఢిల్లీలో ఘన సత్కారం

**హన్మకొండ, నవంబర్ 12 (జై భీమ్ న్యూస్)**

వరంగల్ జిల్లా ఓరుగల్లు బిడ్డ కలకోల అనిల్ విద్యా రంగంలో అరుదైన ఘనత సాధించాడు. న్యూఢిల్లీలోని ఇంటర్నేషనల్ ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో మాస్టర్ ఆఫ్ లా (ఎల్ఎల్ఎం) చదువును పూర్తి చేసి, విశిష్ట ప్రతిభ కనబర్చినందుకు ఆయనకు గోల్డ్ మెడల్ లభించింది. గత నవంబర్ 7న న్యూఢిల్లీలో జరిగిన పట్టాభిషేక కార్యక్రమంలో భారత ఉపరాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్, హర్యానా గవర్నర్ ప్రొఫెసర్ ఆషీమ్ కుమార్ ఘోష్ చేతుల మీదుగా అనిల్ గోల్డ్ మెడల్ అందుకున్నారు. ఈ ఘనతతో ఆయనకు జాతీయ స్థాయిలో గుర్తింపు లభించింది. ఈ సందర్భంగా తల్లిదండ్రులు కలకోల అశోక్ బాబు, కలకోల రేణుక ఆనందం వ్యక్తం చేశారు. తమ కుమారుడు చిన్నప్పటి నుంచే కష్టపడి, న్యాయవాదిగా పేదల సేవలో నిమగ్నమై ఉండటం గర్వకారణమని తెలిపారు. గ్రామస్థులు, స్నేహితులు, బంధువులు, శ్రేయోభిలాషులు అనిల్ సాధనపై హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు. అనిల్ మాట్లాడుతూ "ఈ గోల్డ్ మెడల్ నా కుటుంబం, గురువులు, స్నేహితులు, నాకు మద్ద decodedతు ఇచ్చిన ప్రతి ఒక్కరికీ అంకితం. కష్టపడితే సాధించలేనిది ఏదీ లేదు. ఈ విజయం నా జీవితంలో మరచిపోలేని క్షణం" అని పేర్కొన్నారు. ఇటీవల అనిల్‌కు వివిధ సంస్థలు, విద్యాసంస్థలు సత్కారం చేయాలని నిర్ణయించాయి. విద్యా, న్యాయ రంగాల్లో అనిల్ ప్రతిభ ఓరుగల్లు యువతకు ప్రేరణగా నిలుస్తోంది.

## హసన్‌పర్తి మండల నూతన ఎమ్మార్వోగా కిరణ్ కుమార్ పూజారి బాధ్యతలు స్వీకరణ

**హసన్‌పర్తి, నవంబర్ 12 (జై భీమ్ న్యూస్)**



హసన్‌పర్తి మండల నూతన తహసీల్దార్ (ఎమ్మార్వో)గా కిరణ్ కుమార్ పూజారి మంగళవారం అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. స్థానిక రెవెన్యూ కార్యాలయంలో సాంప్రదాయ పద్ధతిలో బాధ్యతలు చేపట్టిన ఆయనను సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామ సర్పంచులు, వీఆర్ఓలు, రైతు సంఘ నాయకులు పూలమాలలతో స్వాగతించారు. ఈ సందర్భంగా ఎమ్మార్వో కిరణ్ కుమార్ పూజారి మాట్లాడుతూ ప్రజల సమస్యలు పరిష్కరించడం, రైతులకు సమయానుకూలమైన భూమి సంబంధిత సేవలు అందించడం, ప్రభుత్వ పథకాల అమలులో పారదర్శకతను పాటించడం నా ప్రధాన లక్ష్యం. ప్రజలతో సమన్వయం కలిగి, అందరికీ అందుబాటులో ఉండే పరిపాలన అందిస్తానని తెలిపారు. అలాగే, రెవెన్యూ రికార్డుల డిజిటలైజేషన్, భూమి వివాదాల పరిష్కారం, వరి ధాన్యాల పంట నష్టాల అంచనా, పంట భీమా అమలు, డిజిటల్ సర్వే వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టనున్నట్లు చెప్పారు. ప్రజలు ఎప్పుడైనా కార్యాలయానికి వచ్చి తమ సమస్యలను స్వయంగా చెప్పగలిగేలా సౌకర్యవంతమైన వాతావరణం ఏర్పరుస్తామని తెలిపారు. హసన్‌పర్తి మండలంలో ప్రజలతో సమిష్టిగా పని చేయాలని, రైతులకు మరియు పేదలకు ప్రభుత్వం అందించే పథకాల లబ్ధి సకాలంలో అందేలా చూస్తానని సిబ్బంది తెలిపారు. గతంలో కిరణ్ కుమార్ పూజారి ఖాజీపేట, ఖానాపూర్ మండలాల్లో తహసీల్దార్‌గా సమర్థవంతంగా సేవలందించి మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. ఆయన నిర్వాహక నైపుణ్యం, ప్రజా సమస్యల పట్ల స్పందన, సేవా దృక్పథం కారణంగా స్థానిక ప్రజలు నూతన ఎమ్మార్వో నియామకంపై సంతోషం వ్యక్తం చేశారు. "ప్రజా సేవే పరమ ధర్మం" అనే నినాదంతో ప్రజల సమస్యల పరిష్కారమే తన ప్రాధాన్యమని కిరణ్ కుమార్ పూజారి పేర్కొన్నారు.

## వైద్యకళాశాలపై ఆందోళన తగదు

**అమరావతి,నవంబర్12(జై భీమ్ న్యూస్):**

పీపీపీ విధానంలో వైద్య కళాశాలల నిర్మాణం వల్ల మేలే తప్ప కీడు లేదన్నారు. దీంతో పాటు త్వరితంగా అవి అందుబాటులోకి వస్తాయని అన్నారు. దీంతో ప్రతి ఒక్కరికి మేలు జరుగుతుందన్నారు. దీనిపై వైకాపా ఆందోళన చేస్తుండటం పట్ల వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వ హయాంలో కనీవినీ ఎరుగని రీతిలో ప్రభుత్వ వైద్య కళాశాలల్లో వార్షిక ఫీజులు పెంచింది వైఎస్ జగనేనని మంత్రి ధ్వజమెత్తారు. ప్రజలు ఓడించినా జగన్ తీరు మారలేదన్నారు. పీపీపీ విధానంలో 10 వైద్య కళాశాలు ప్రభుత్వ ఆధీనంలోనే ఉంటాయి. విద్యార్థుల ప్రవేశాలు, రిజర్వేషన్లు, వార్షిక ఫీజుల నియంత్రణ, నిర్వహణ ప్రభుత్వ అజమాయిషిలోనే జరుగుతాయి. కాలేజీలకు కేటాయించిన భూములపై సర్వ హక్కులు ప్రభుత్వానివే. నిర్వహణలో లోపాలుంటే ప్రభుత్వానికి జోక్యం చేసుకునే హక్కు ఉంటుంది. పీపీపీ విధానంలో పేద విద్యార్థులకు మేలు జరుగుతుంది. వాళ్లు ఒక్క సీటు కూడా నష్టపోరు. కన్వీనర్ కోటా కింద ప్రతి కాలేజీలో 11 సీట్లు చొప్పున 110 సీట్లు అదనంగా పేద విద్యార్థులకు అందుబాటులోకొస్తాయి. వివిధ కేటగిరీల్లో మొత్తం 220 సీట్లు మన విద్యార్థులకు ఏటా అదనంగా లభిస్తాయి. అసత్యాలతో పీపీపీ వైద్య కళాశాలలపై వైకాపా నాయకులు అసంబద్ధ రాజకీయం చేస్తున్నారు. కల్తీ మద్యం, కల్తీ లడ్డు, అవినీతి, అక్రమాల నుంచి దృష్టి మళ్లించడానికే కుటిల రాజకీయాలు చేస్తున్నారు. సీఎం చంద్రబాబు ఖ్యాతి పెరుగుతుండటంతో రాజకీయంగా అక్కసు వెళ్లగక్కుతున్నారు. వైద్య విద్యార్థుల పట్ల జగన్ మొసలి కన్నీళ్లు కారుస్తూ కార్యకర్తలను రోడ్లపైకి ఉసిగొల్పుతున్నారు. పీపీపీ విధానాన్ని ప్రైవేటీకరణగా చిత్రీకరిస్తూ కోటి సంతకాలంటూ నానా యాగీ చేస్తున్నారు'అని మంత్రి సత్యకుమార్ యాదవ్ విమర్శించారు.

## మాదక ద్రవ్యాల నివారణ పట్ల అవగాహన కల్పించాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద






**జై భీమ్ న్యూస్ (వరంగల్)**

జిల్లా కలెక్టర్ కాన్ఫరెన్స్ హాలులో బుధవారం ఏర్పాటు చేసిన జిల్లా నార్కోటిక్ కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాదక ద్రవ్యాల రవాణా, నియంత్రణ, నివారణ పట్ల అవగాహన కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, పాఠశాలలు, కాలేజీల ప్రాంగణంలో విద్యార్థులకు మత్తు పదార్థాల విక్రయదారులను కనిపెట్టాలని పోలీసు అధికారులను ఆదేశించారు. అదేవిధంగా జిల్లాలో స్ఫూర్తి కార్యక్రమంలో నార్కోటిక్ అధికారులను భాగస్వామ్యం చేసి విద్యార్థులకు అవగాహన కల్పించాలని సూచించారు. ప్రస్తుత విద్యార్థులు రేపటి భవిష్యత్ పౌరులుగా తీర్చిదిద్దబడాలని, అందుకు విద్యాలయాలు, సమాజం మంచి మార్గనిర్దేశకాలు అవ్వాలని, సంబంధిత శాఖల అధికారులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు బాధ్యత తీసుకొని వారి రోజువారీ దినచర్య ఆధారంగా ప్రజ్ఞను అంచనా వేసి భవిష్యత్ తరాలకు వారసులుగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లాలోని రవాణా శాఖలు, రైల్వే, బస్టాండ్ ప్రాంతాలను పోలీసులు తరచూ పెట్రోలింగ్ చేస్తే మత్తు పదార్థాల నివారణను అరికట్టవచ్చని సూచించారు. పోలీసు శాఖ ఆధ్వర్యంలో అనునిత్యం మత్తు పదార్థాల రవాణాపై పెట్రోలింగ్ చేయాలని, పాఠశాలలు, కాలేజీల్లో తరచూ అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని డీసీపీ ఈస్ట్ జోన్ అధికారి అంకిత్ కుమార్ సక్వాల్ సంబంధిత అధికారులకు పలు సూచనలు ఇచ్చారు. స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవ వారోత్సవాల పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ వరంగల్ శుభం, నర్సంపేట ఏసీపీ రవీందర్ రెడ్డి, వర్ధన్నపేట ఏసీపీ నరసయ్య, బి. రమేష్ చందర్, డెప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ ప్రకాష్, డాక్టర్ భరత్ కుమార్ (సైకాలజిస్ట్), సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## విజయవాడలో భారీగా గంజాయి పట్టివేత

**విజయవాడ,నవంబర్12(జై భీమ్ న్యూస్):**

విజయవాడలో భారీగా గంజాయి పట్టివేసారు. కానూరు వద్ద డీఆర్ఐ అధికారులు భారీ మొత్తంలో గంజాయిని పట్టుకున్నారు. ఏపీ ఈగల్ బృందంతో కలిసి నిర్వహించిన దాడిలో 249 కిలోల గంజాయి పట్టుబడింది. నిందితులు గంజాయిని యూపీకి తరలించేందుకు సిద్ధమవుతుండగా అధికారులు దాడి చేశారు. కీలక నిందితుడు సహా నలుగురి అరెస్టు చేశారు. మరొక నిందితుడు పరారీలో ఉన్నాడు. గంజాయిని ఒడిశా నుంచి విజయవాడకు తీసుకొచ్చిన నిందితులు.. కానూరు వద్ద నిల్వ ఉంచారు. పక్కా సమాచారంతో దాడి చేసిన అధికారులు.. అక్కడున్న గంజాయిని యూపీకి చెందిన వాహనంలో ఎక్కిస్తుండగా పట్టుకున్నారు. స్వాధీనం చేసుకున్న గంజాయి విలువ రూ. 49. 76లక్షలు ఉంటుందని అధికారులు తెలిపారు.

## హసన్‌పర్తి ఎంఆర్వోను కలిసిన కాంగ్రెస్ నాయకులు



**హన్మకొండ/హసన్‌పర్తి, నవంబర్ 12 (జై భీమ్ న్యూస్)**

హసన్‌పర్తి మండలానికి నూతన తహసీల్దార్‌గా బాధ్యతలు స్వీకరించిన పి. కిరణ్ కుమార్‌కు కాంగ్రెస్ నాయకులు ఘన సన్మానం అందజేశారు. 66వ డివిజన్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో స్థానిక నాయకులు ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి శాలువా, బొకేలతో సత్కరించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ ం ప్రజలకు అందుబాటులో ఉండే పరిపాలన అందించడమే నా లక్ష్యం. ప్రజా సమస్యలను వేగవంతంగా పరిష్కరించేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు కనపర్తి కిరణ్, జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు వీసం సురేందర్ రెడ్డి, మాజీ దేవస్థానం చైర్మన్ జన్ను రవీందర్, మాజీ సర్పంచ్ పుల్ల రవీందర్, కోడెల మురళి, పెద్దమ్మ నరసింహారావు, తాళ్ల మధు, గరిగే రాజు, పెద్దమ్మ సురేష్, మూల తిరుపతి, ముట్టెడ భరత్, మండల నాయకులు రామంచ ఐలయ్య, కేతపాక రాజు తదితరులు పాల్గొన్నారు. మండలంలో ప్రజా సమస్యల పరిష్కారంపై చర్చిస్తూ, నాయకులు తహసీల్దార్ కిరణ్ కుమార్ పూజారికి శుభాకాంక్షలు తెలిపారు.

## జ్వరాల సీజన్‌లో కమలాపూర్ సీహెచ్‌సీ వైద్య సేవలు అమోఘం : డాక్టర్ బి. నరేష్

Monthly Report of Patient Services during Fever Season-2025 , CHC Kamalapur,Hanumakonda Dist

| Month & Year | Fever Op | Non Fever OP | Total-OP | Fever IP | Non Fever IP | Total -IP | Discharged Healthy | Ref to Higher Center | Total Patients treated |
|---|---|---|---|---|---|---|---|---|---|
| Jul-25 | 300 | 3745 | 4045 | 65 | 219 | 284 | 134 | 34 | 4329 |
| Aug-25 | 280 | 4129 | 4409 | 81 | 203 | 284 | 214 | 53 | 4693 |
| Sep-25 | 260 | 2740 | 3000 | 136 | 128 | 264 | 200 | 45 | 3264 |
| Oct-25 | 240 | 3687 | 3927 | 123 | 192 | 315 | 258 | 47 | 4242 |
| | | | | | | | | | |
| TOTAL | 1080 | 14301 | 15381 | 405 | 742 | 1147 | 806 | 179 | 16528 |

**కమలాపూర్, నవంబర్ 12 (జై భీమ్ న్యూస్)**

హనుమకొండ జిల్లా కమలాపూర్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ (సీహెచ్‌సీ)లో జ్వరాల సీజన్ సందర్భంగా వైద్య సేవలు అమోఘంగా సాగుతున్నాయని మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ బి. నరేష్ తెలిపారు. గత నాలుగు నెలల్లో వైరల్, విష జ్వరాల బారిన పడిన ప్రజలకు సమర్థవంతమైన చికిత్స అందించి, ఆరోగ్యంగా ఇంటికి పంపించామని తెలిపారు. జూలై నుంచి అక్టోబర్ 2025 వరకు మొత్తం 16,528 మంది రోగులకు (ఓపీ & ఐపీ) వైద్య సేవలు అందించామని, వారిలో 1,147 మందిని ఆసుపత్రిలో చేర్చి పూర్తిస్థాయి చికిత్స అందించామని డాక్టర్ నరేష్ వివరించారు. జూలై: 4,329 మంది, ఆగస్టు: 4,693 మంది, సెప్టెంబరు: 3,264 మంది, అక్టోబరు: 4,242 మంది, ఇందులో 179 మంది రోగులను మెరుగైన చికిత్స కోసం ఉన్నత వైద్య కేంద్రాలకు రిఫర్ చేశామని వివరించారు. వైరల్, విష జ్వరాలను నియంత్రించడంలో వైద్య సిబ్బంది కృషితో పాటు పాత్రికేయుల అవగాహన కల్పనలో భాగస్వామ్యం కీలకమైందని డాక్టర్ నరేష్ అభినందించారు. మీడియా సహకారం వల్ల ప్రజల్లో అవగాహన పెరిగిందని, వైద్య సేవలు మరింత సమర్థవంతంగా అందించగలిగామని తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇదే సహకారం కొనసాగుతుందని ఆశిస్తున్నానని డాక్టర్ నరేష్ పేర్కొన్నారు.

## ఢిల్లీ పేలుడు ఘటన కిరాతక చర్య

### తీవ్రంగా ఖండించిన కేంద్రకేబినేట్
### మృతులకు మంత్రివర్గం సంతాపం
### ఉగ్రవాదంపై పోరు కొనసాగుతుందని ప్రకటన

**న్యూఢిల్లీ,నవంబర్12(జై భీమ్ న్యూస్):**

దిల్లీ పేలుడు ఘటనను ఖండించిన కేంద్ర కేబినెట్.. ఇది కిరాతక ఉగ్ర ఘాతుకంగా పేర్కొంది. ఉగ్రవాదంపై పోరు కొనసాగించాలని నిర్ణయించింది. ఈ ఘటనకు కారకులైన వారిని చట్టం ముందు నిలబెడతామని ఉద్ఘాటించింది. ఇందుకు సంబంధించిన తీర్మానాన్ని కేంద్ర కేబినెట్ ఆమోదించినట్లు కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు. దిల్లీ కారు పేలుడు ఘటన నేపథ్యంలో ప్రధాని మోదీ నేతృత్వంలో కేంద్ర కేబినెట్ ఉన్నత స్థాయి సమావేశం నిర్వహించింది. దర్యాప్తు కొనసాగుతున్న తీరు, భద్రతా చర్యలు, ఆయా సంస్థల మధ్య సమన్వయంపై దృష్టి సారించినట్లు సమాచారం. ఈ సందర్భంగా ప్రాణాలు కోల్పోయిన వారికి సంతాపంగా రెండు నిమిషాల పాటు కేంద్ర కేబినెట్ మౌనం పాటించింది. ప్రధాని నివాసంలో జరిగిన ఈ సమీక్షా సమావేశంలో కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్, తదితరులు పాల్గొన్నారు. ఎగుమతి ప్రోత్సాహక మిషన్‌కు కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ప్రధాని మోదీ అధ్యక్షతన జరిగిన కేబినెట్ భేటీలో దీనికి ఆమోద ముద్ర వేసింది. దీని ద్వారా ఆరేళ్లపాటు రూ. 25,060 కోట్లు కేటాయించనున్నారు. ఎగుమతుల ఎకో సిస్టమ్ బలోపేతానికే ఈ మిషన్‌ను తీసుకొచ్చారు. ఎగుమతిదారుల కోసం క్రెడిట్ గ్యారంటీ పథకం విస్తరణకు కూడా కేబినెట్ ఆమోదం తెలిపింది.

జై భీమ్
తెలుగు దినపత్రిక
POWER OF PEOPLE
Jai Bheem



# బెడ్ సీన్స్ చేసేప్పుడు నలిగిపోక తప్పదు

మళయాల బ్యూటీ దివ్య స్వీయానుభవం ఇప్పటి సినిమాలు, వెబ్ సిరీస్‌ల్లో రొమాన్స్‌కి బదులుగా లిప్‌లాక్‌లు, బెడ్‌సీన్స్ ఎక్కువవుతున్నాయి. ప్రేక్షకులు ఏమి కోరుకుంటే అదే చూపిస్తున్నామని మేకర్స్ అంటున్నారు. అయితే ఇవి నటించడం అంత ఈజీ కాదని నటి దివ్య పిల్లై స్పష్టం చేసింది. ఎయిర్‌లైన్స్ జాబ్ నుంచి సినిమా రంగంలోకి అడుగుపెట్టిన ఈ మలయాళ బ్యూటీ, తెలుగు ప్రేక్షకులకు 'తగ్గేదేలే' సినిమాలో హీరోయిన్‌గా గుర్తుంది. ఆ సినిమాలో లిప్‌లాక్ సీన్ చేసిన దివ్య, తాజాగా ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆ అనుభవం గురించి చెప్పింది. తాను మొదటగా మలయాళంలో 'కళాపురుష్' సినిమాలో టొవినో థామస్‌తో ఇంటిమేట్ సీన్ చేశా. ఫస్ట్ నో చెప్పా చుట్టూ కెమెరాలు, జనం ఉన్నప్పుడు అసౌకర్యంగా అనిపించింది. కానీ దర్శకుడు కట్ చెప్పే వరకు నటించాల్సిందే. ఆ సమయంలో ఏం చేసినా భరించాల్సిందే.. కెమెరా ఆన్ అయిన తర్వాత నటుడు, నటి ఇద్దరూ క్యారెక్టర్‌లో లీనం కావాలి. లిప్‌లాక్ లేదా బెడ్‌సీన్ చేస్తున్నప్పుడు మనకు ఇబ్బంది అనిపించినా, ఆ ఫీలింగ్ ఫేస్‌లో కనిపించకూడదు. సీన్ పూర్తయ్యేవరకు సహ నటుడు ఏం చేసినా కూల్‌గా ఉండాలి. ఎందుకంటే ప్రేక్షకుడు చూస్తే అది ఫేక్‌గా కాకుండా నేచురల్‌గా కనిపించాలని చెప్పుకొచ్చింది దివ్య. అలాగే, 'నేను గ్లామర్ రోల్స్ చేసినా, స్క్రిప్ట్‌కి తగ్గట్టు చేస్తాను. ఎప్పుడూ లిమిట్స్ దాటను. ప్రేక్షకులు నన్ను నటిగా మాత్రమే చూడాలని కోరుకుంటానని తెలిపింది. కాగా ఈ వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ అవుతుండటంతో.. కొందరు నెటిజన్లు ఆమె ప్రొఫెషనలిజాన్ని ప్రశంసిస్తుంటే, మరికొందరు ఇలాంటి సీన్స్ అవసరమా అంటూ కామెంట్స్ చేస్తున్నారు. దివ్య ప్రస్తుతం రెండు మలయాళ సినిమాలు, ఒక తెలుగు వెబ్‌సిరీస్‌లో నటిస్తోంది.




# 36 ఏళ్ల తరవాత శివ రీ రిలీజ్

### ఆర్జీవీ, నాగ్‌లతో సందీప్ వంగా చిట్‌చాట్

నాగార్జున రామ్‌గోపాల్ వర్మకాంబినేషన్‌లో వచ్చిన హిట్ మూవీ 'శివ' 36 ఏళ్ల తర్వాతఈ నెల 14న రీ రిలీజ్ కానున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో నాగ్, ఆర్జీవీలతో దర్శకుడు సందీప్ రెడ్డి వంగా చిట్‌చాట్ నిర్వహించారు. 'శివ' 36 ఏళ్ల తర్వాత మళ్లీ థియేటర్లలో సందడి చేయబోతోంది! ఫ్యాన్స్ కోసం ప్రత్యేకమైన సంబరాలు ప్లాన్ చేశారు. ఈ వీడియోలో మూడు జంటల మధ్య సరదా, క్రేజీ ముచ్చట్లు, వెనుకబడిన హిట్ మూవీ రహస్యాలు ఇలా ఫ్యాన్స్‌కి స్పెషల్ ఎమోషనల్ మినిట్స్ పంచుకోబోతున్నారు. ఇది కేవలం ఇంట్రెస్టింగ్ వీడియో మాత్రమే కాదు, నోస్టాల్జిక్ ట్రిప్ కూడా! సందీప్, నాగ్, ఆర్జీవీ మ్యూచువల్ బాండ్, సినిమా మేకింగ్ వెనుక ఉన్న స్టోరీస్, ఫన్ రియాక్షన్స్ చూపించడంతో వీడియో మరింత స్పెషల్ అయింది.




# ప్రొఫెషనల్ లైఫ్‌లోకి తిరిగి సమంత

టాలీవుడ్ స్టార్ హీరోయిన్ సమంత ప్రస్తుతం సినిమాలతో పాటు వ్యాపార రంగంలో కూడా తనదైన ముద్ర వేస్తోంది. కొంతకాలం ఆరోగ్య సమస్యలు, వ్యక్తిగత కారణాలతో సినిమాలకు దూరంగా ఉన్న ఆమె, ఇప్పుడు మళ్లీ పూర్తి స్థాయిలో ప్రొఫెషనల్ లైఫ్‌లోకి తిరిగి వచ్చింది. వరుసగా కొత్త సినిమాలు, వెబ్ సిరీస్‌లు చేస్తూ, నిర్మాతగా కూడా కొత్త ప్రయోగాలు చేస్తోంది. తాజాగా సమంత తన సొంత బ్యానర్ 'ట్రాలాలా మూవింగ్ పిక్చర్స్' కింద 'మా ఇంటి బంగారం' అనే సినిమాను నిర్మిస్తోంది. ఈ సినిమా పూజా కార్యక్రమం ఇటీవలే ఘనంగా జరిగింది. ఇందులో సమంతతో పాటు దిగంత్, గుల్షన్ దేవయ్య ప్రధాన పాత్రల్లో నటించగా, సీనియర్ నటి గౌతమి, మంజుషా కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ఈ సినిమాను రాజ్ నిడుమోరు, హిమాంక్ దువ్వూరుతో కలిసి సమంత నిర్మిస్తున్నారు. ఇక సినిమాలతో పాటు సమంత వ్యాపార రంగంలో కూడా వేగంగా దూసుకెళ్తోంది. ఇప్పటికే ఆమె క్లాతింగ్ బ్రాండ్‌ను విజయవంతంగా నడుపుతోంది. ఆ తర్వాత పెర్ఫ్యూమ్ బిజినెస్‌లో అడుగు పెట్టిన సామ్, ఇప్పుడు మరోసారి కొత్త వెంచర్‌ను ప్రారంభించింది. తాజాగా సమంత మరో కొత్త క్లాతింగ్ బ్రాండ్‌ను లాంచ్ చేసింది. ఈ సందర్భంగా ఆమె తన ఇన్‌స్టాగ్రామ్‌లో ఓ ప్రమో వీడియోను షేర్ చేసింది. వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. అభిమానులు, సినీ ప్రముఖులు సమంతకు శుభాకాంక్షలు తెలుపుతూ .. 'సామ్ ఎంటర్‌ప్రెన్యూర్‌గా కూడా సక్సెస్ అవ్వాలి,ఎప్పుడూ యూనిక్‌గా ఉంటుంది' అంటూ కామెంట్లు చేస్తున్నారు. కొత్త వ్యాపార ప్రయాణం మొదలెట్టిన సమంత ఇప్పుడు నిజంగానే ఒక హ్యాపీ మోడ్‌లో ఉన్నట్టుంది!